# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శనివారం | 06 సెప్టెంబరు, 2025 | పేజీలు :08


## ఘనంగా ఆల్ఫోర్స్ కళాశాలలో గణేష్ నిమజ్జనం



**ప్రజాపక్షం/నిర్మల్‌టౌన్ :** నిర్మల్ పట్టణంలోని ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాలలో తొమ్మిది రోజుల పాటు అత్యంత భక్తిశ్రద్ధలతో కొలిచిన గణపయ్యకు ఘనంగా నిమజ్నం నిర్వహించారు.కళాశాల ప్రాంగణంలో నవరాత్రి ఉత్సవాలను విద్యార్థులు ఉత్సాహంగా జరుపుకున్నారు.నిమజ్జనం రోజున విద్యార్థులు ప్రత్యేకంగా మహా హారతులు ఇచ్చి,డప్పుల చప్పుళ్లతో శోభాయాత్రను ప్రారంభించారు.భక్తిగీతాలు,భజనలు,నృత్యాలతో విద్యార్థులు,అధ్యాపకులు కలిసి గణపయ్య ఊరేగింపులో పాల్గొన్నారు.ప్రతి ఒక్కరూ ఈ వేడుకలో ఉత్సాహంగా పాల్గొని పండుగ వాతావరణాన్ని ఆస్వాదించారు.చివరగా,గణనాథుడిని జై బోలో గణేష్ అంటూ నినాదాలు చేస్తూ నిమజ్జనంలో లీనం చేశారు.

## దశాబ్దాల ఆదివాసీల కల

# నెరవేర్చిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/మంచిర్యాల:** ఆసిఫాబాద్ జిల్లా, తిర్యాని మండలం గుండాల గ్రామానికి రోడ్డు సౌకర్యం లేక దశాబ్దాలుగా పడుతున్న ఇబ్బందులకు మంచిర్యాల ఎంఎల్ఎ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పరిష్కారం చూపించారు. గుండాల, ఉట్లా గ్రామాల ప్రజల ఆనందానికి కారణమైన ఈ ప్రాజెక్ట్ మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల ప్రజల నుంచి హర్షం వ్యక్తమవుతోంది. గుండాల గ్రామానికి ఇప్పటి వరకు సరైన రహదారి లేక ప్రజలు కాలి నడకన లేదా ఎడ్ల బండ్ల ద్వారానే నిత్యావసరాలు, వైద్యం కోసం ప్రయాణించేవారు. అనారోగ్యం పాలైనవారిని, గర్భిణులను మంచాలపై మోసుకెళ్ళిన సందర్భాలు అనేకంచ ఉన్నాయి. ఈ సమస్యపై పూర్తి అవగాహన ఉన్న మంచిర్యాల శాసనసభ్యులు ప్రేమ్ సాగర్ రావు ప్రత్యేక చొరవ తీసుకొని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీని ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రూ. 25 కోట్ల అంచనా వ్యయంతో రహదారి నిర్మాణ పనులకు మంజూరు లభించింది. ఈ రహదారి మధ్యలో మామిడిపల్లి గ్రామ పంచాయతీలోని ఊట్లా గ్రామానికి కూడా దారి ఏర్పడటంతో ఆ గ్రామ ప్రజల కష్టాలు కూడా తీరాయి. అంతేకాకుండా, పెద్దయ్య దేవుని దర్శనానికి వెళ్లే భక్తులకు కూడా ఈ రహదారి ఉపశమనం కలిగించనుంది. ఈ ప్రాంతంలోని గుండాల జలపాతం, ఊట్లా జలపాతం, పెద్దయ్య ఆలయం వంటి పర్యాటక ప్రాంతాలకు కూడా ఈ రహదారి మార్గం ద్వారా కొత్త ఊపు రానుంది. రహదారి నిర్మాణం కోసం కృషి చేసిన ఎంఎల్ఎ ప్రేమ్ సాగర్ రావు పట్ల ఆదివాసీలు, ప్రజలు, పర్యాటకులు, భక్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# వినాయక నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు



కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,
ఎస్పి మహేష్ బి గితే

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** సిరిసిల్లలో శనివారం నిర్వహించనున్న వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వినాయక విగ్రహాల నిమజ్జనానికి సిరిసిల్లలోని మానేరు తీరంలోని బ్రిడ్జి వద్ద చేస్తున్న ఏర్పాట్లను కలెక్టర్, ఎస్పీ మహేష్ బి గితే పలు శాఖల అధికారులు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీ మాట్లాడారు. వినాయక మంటపాల నిర్వాహకులు తమ విగ్రహాలను భక్తి శ్రద్ధల మధ్య వేడుకలు నిర్వహిస్తూ వైభవంగా తరలించాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు, యువత ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్ళి, వేడుకలను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. వినాయక నిమజ్జన స్థలం వద్ద విద్యుత్ దీపాల ఏర్పాటు, ఇతర సౌకర్యాల విషయంలో పక్కా ప్రణాళికతో ఉండాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వినాయక విగ్రహాలు వచ్చే, వెళ్లే దారిలో ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని, స్టేజ్, కూర్చునేందుకు కుర్చీలు వేయించాలని, క్రేన్స్ సిద్ధంగా ఉంచాలని సూచించారు. కళాకారులతో ప్రదర్శన ఏర్పాటు చేయించాలని ఆదేశించారు. ఇక్కడ సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, ఆయా శాఖల అధికారులు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి గణేష్ మండలిని

# సందర్శించిన ఉన్నతాధికారులు

**ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ రూరల్:** కాగజ్‌నగర్ పట్టణం కాపువాడలోని శ్రీ సాయి గణేష్ మండలిని పలువురు ఉన్నతాధికారులకు సందర్శించారు. పర్యావరణానికి ప్రతీకగా 16 కిలోల కబూలీ తెల్ల శనిగలతో కొలువుదీనిన గణనాథున్ని జిల్లా అడిషల్ ఎస్పి చిత్తరంజన్, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఫారెస్ట్ డివిజనల్ అధికారి సుశాంత్ సుఖ్ దేశ్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండప నిర్వాహకులు వారికి తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువాతో సత్కరించారు. జిల్లా అడిషనల్ ఎస్పి చిత్తరంజన్ మాట్లాడుతూ ప్రజలందరూ గణేష్ నిమజ్జన శోభాయాత్రలో శాంతియుతంగా పాల్గొని ప్రశాంత వాతావరణంలో గణనాథుని నిమజ్జనం చేయాలని పట్టణ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పిరిసింగుల జైచందర్, గణేష్ మండలి కమిటి సభ్యులు, కాలనీ వాసులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



# రాజేందర్‌రావుకు దొర అహంకారం పనికిరాదు



**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** కాంగ్రెస్ పార్లమెంట్ ఇంచార్జి వెలిచాల రాజేందర్‌రావు ప్రోటోకాల్ ప్రకారం పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ ఫోటోలు లేకుండానే ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం బిసి, ఎస్సీ వర్గాలను కించపరిచినట్లేనని బిసి సంఘాల జేఏసీ నాయకులు కేశిపెద్ది శ్రీధర్ రాజు, దొగ్గలి శ్రీధర్‌లు మండిపడ్డారు. వెంటనే బిసి, ఎస్సీ వర్గాలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలో జరిగిన బిసి జేఏసీ సమావేశానికి హాజరైన శ్రీధర్ రాజు, దొగ్గలి శ్రీధర్‌లు మాట్లాడుతూ వెలిచాల రాజేందర్‌రావు తానే ఏర్పాటు చేసే సమావేశాలలో పిసిసి అధ్యక్షుడు, జిల్లా అధ్యక్షుల ఫోటోలను పెట్టక పోవడం వారి దొర అహంకారానికి నిదర్శనమన్నారు. కరీంనగర్ అసెంబ్లీ, పార్లమెంటు నియోజకవర్గాలలో బిసిలే జెండా ఎగురవేస్తున్నారని, ఎమ్మెల్యే ఎంపి స్థానాలను కైవసం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. దొరల ఆధిపత్యం లేకుండా పోయి బిసిలంతా ఒక్కటై చైతన్యం వచ్చిందని తెలిపారు. ఇలాంటి తరుణంలో బిసి, ఎస్సీ వర్గాలను తక్కువ చూపు చూస్తే రాజకీయ సమాధి చేస్తారని హెచ్చరించారు. వెంటనే కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జి స్థానం నుంచి రాజేందర్‌రావును తొలగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పి.సాయి, తాడూరి మని, అల్లూరి విష్ణు, మహేష్, సతీష్, విష్ణు, వినయ్ తదితరులున్నారు.

## జమ్మికుంటలో ఘనంగా వినాయక నిమజ్జనం

**ప్రజాపక్షం/జమ్మికుంట:** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని నాయిని చెరువు వద్ద పట్టణ మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంధర్బంగా మొట్టమొదటి వినాయుడిని క్రేన్ ద్వారా మొదటిసారిగా రైలింగ్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డితో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## పలు వినాయక మంటపాల్లో రాజేందర్‌రావు పూజలు

**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** కరీంనగర్‌లోని కాపు వాడతో పాటు పలు వినాయక మండపాలను శుక్రవారం కాంగ్రెస్ కరీంనగర్ పార్లమెంటు నియోజక వర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు సందర్శించారు. ఈ సంధర్బంగా గణనాథులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక మండపాల నిర్వాహకులు, స్థానిక ప్రజలు, కాలనీవాసులు రాజేందర్‌రావుకు ఘనస్వాగతం పలికారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. కాపువాడలో జరిగిన అన్నదాన కార్యక్రమాన్ని రాజేందర్‌రావు ప్రారంభించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిది రోజుల పాటు కరీంనగర్‌లో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయని తెలిపారు. భక్తులు వినాయక మండపాల నిర్వాహకులు భక్తి శ్రద్దల మధ్య గణనాథులకు ప్రత్యేక పూజలు నిర్వహించారని పేర్కొన్నారు. వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని భక్తులు ప్రశాంతమైన వాతావరణంలో వైభవంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మాజీ కార్పోరేటర్లు, వినాయక మండపాల నిర్వాహకులు తదితరులున్నారు.

## 'చల్మెడ'దొంగలను పట్టుకున్న పోలీసులు

**ప్రజాపక్షం/కొత్తపల్లి:** సులభంగా డబ్బు సంపాదన కోసం చల్మెడ ఆసుపత్రిలో దొంగతనానికి ప్రయత్నించిన వారిని పోలీసులు అరెస్టు చేశారు. కరీంనగర్ రూరల్ సిఐ నిరంజన్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం సిరిసిల్ల పట్టణానికి చెందిన ఎండి మిరాజున్నీసా, చిప్పసాయినాథ్‌లు బురఖా వేసుకుని కరీంనగర్ రూరల్ మండలంలోని బొమ్మకల్ చల్మెడ ఆసుపత్రిలో బాత్రూమ్‌లోకి వెళ్లిన మహిళలను లక్ష్యంగా చేసుకుని మత్తు మందు స్ప్రే చేసి ఆభరణాలు దొంగలించేందుకు ప్రయత్నించారు. బాధితురాలు కేకలు వేయడంతో సిబ్బంది, పేషెంట్లు, అటెండర్లు చేరుకోవడంతో పరారయ్యారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిందితులను పట్టుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ నిరంజన్ రెడ్డి తెలిపారు.

## తగ్గించిన జిఎస్టి ద్వారా పేద కుటుంబాలకు న్యాయం



**ప్రజాపక్షం/ముత్తారం :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జీఎస్టీ తగ్గించడంపై హర్షిస్తూ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి హరీశ్‌రావు ఆధ్వర్యంలో శుక్రవారం ముత్తారం కేంద్రంలోని అడవి శ్రీరాంపూర్ చౌరస్తా వద్ద మోడీ చిత్ర పటనికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ పేద ప్రజలకు, మహిళలకు, యువతకు దేశంలోని అనేక వర్గాల ప్రజలకు నిత్యావసర సరుకులు తక్కువ ధరకు అందించాలనే ఉద్దేశంతో జిఎస్టి ని తగ్గించి భారత దేశ చరిత్రలో అతిపెద్ద పన్ను సంస్కరణలను తెచ్చిన ప్రధాని నరేంద్ర మోదీ కి, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కి కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జీఎస్టీ పై తీసుకున్న నిర్ణయం వల్ల ప్రతి పేద మధ్య తరగతి కుటుంబాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు మారం శ్రీనివాస రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యుడు పెయ్యల కుమార్, సీనియర్ నాయకులు మూగ మల్లేష్, గుజ్జ గోపాల్ రావు, ఇధా రమేష్, దాసరి ప్రశాంత్, దేవునూరి కొముర‌య్య,బొడ్డు సారయ్య, దాసరి సృజన్, బియ్యాని శ్రీను,మూగ మధునయ్య, మొగిలి నరేష్, కాసివొజ్జుల మల్లయ్య, పరికిపండ్ల మొగిలి, పెయ్యల సురేష్, అకోజు నవీన్, ఎర్రం అజయ్ తోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో మిలాదున్ నబీ వేడుకలు



**ప్రజాపక్షం/జమ్మికుంట:** మహమ్మద్ ప్రవక్త జన్మ దినం సందర్భంగా ముస్లింలు సాంప్రదాయబద్ధంగా మిలాదున్ నబీ వేడుకలను జమ్మికుంట మండలంలోని బిజిగిరి షరీఫ్ దర్గ వద్ద శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ముస్లిం మత గురువు మౌలానా యాసిన్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దర్గా భక్తుడు న్యామతుల్లా నిజమీ దర్గా భక్తులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సంధర్బంగా దర్గా కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఇక్బాల్ మాట్లాడుతూ మానవాళిని వక్రమార్గం నుంచి సన్మార్గం వైపు నడిపించడానికి అల్లాహ్ ఆయా కాలాలలో ఆయా ప్రాంతాలలో లక్షకు పైగా ప్రవక్తలను అవతరింపజేశాడన్నది ముస్లింల విశ్వాసమని తెలిపారు. ఇస్లాం బోధనలు ఆచరణీయమని, సర్వదా ఆమోదయోగ్యమన్నారు. మానవాళి మనుగడకు మహోన్నత జీవన విధానం బోధించిన మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలే మిలాదున్ నబీ సంబరాలు అని చెప్పారు. కార్యక్రమంలో దర్గా కమిటీ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్ కరీం, కార్యనిర్వాహణ అధ్యక్షుడు మొహమ్మద్ తౌఫిక్ హుస్సేన్, దర్గా కమిటీ కార్యదర్శి మొహమ్మద్ జమాల్ అష్రఫ్, దర్గా కమిటీ సంయుక్త కార్యదర్శి మొహమ్మద్ నయీముద్దీన్, సభ్యులు అబ్బాస్, సర్వర్ తాజ్‌తో పాటు తదితరులున్నారు.

## పట్టా, సాగు భూముల్లో హెచ్చరిక బోర్డులు పెట్టడం సరికాదు




**ప్రజాపక్షం/ముత్తారం :**పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఖమ్మం పల్లి గ్రామపంచాయతీ పరిధిలోగల సందరెల్లి శివారులోని ఇసుక క్వారీ వద్ద ఉన్న పట్టా లేని భూమిలో ప్రభుత్వం ఎలాంటి బోర్డులు పెట్టకుండా, పట్టాలు కలిగిన భూముల్లో రెవెన్యూ అధికారులు హెచ్చరిక బోర్డులు పెట్టడం సరికాదని దళిత సంఘం నాయకుడు మంథని రమేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఇంతకు ముందు ఇసుకరీచు ఏర్పాటు సంబంధించిన స్థలాల్లో అసైన్మెంట్ భూమికి హెచ్చరికల బోర్డులు ఉండేవి వాటిని తీసేసిన వారి పై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఒక నాన్ లోకల్ క్యాండెట్ ఇంకో నాన్ లోకల్ క్యాండెట్ కు అసైన్డ్ భూమి అమ్మిన పటించుకునే అధికారులు లేరు కానీ పేదలు సాగు, పొట్ట భూముల్లోహెచ్చరిక బోర్డులు పెట్టడం ఏంటి అన్నారు. అలాగే ప్రభుత్వ భూమిలో కొంతమంది ఇండ్లు నిర్మించుకున్న ఎలాంటి పట్టించుకున్న వాళ్లకు ఎలాంటి పరిమిషన్ తో కరెంట్ అందిస్తున్నారని ప్రశ్నించారు. పేదలకు ఒక న్యాయం ధనికులకు ఒక న్యాయం అన్నట్లు ఉందని అన్నారు.దళారులను మధ్యలో పెట్టుకొని అధికారులు పేదల పై చిన్నచూపుతో చట్టాలను వారి చేతిలోకి తీసుకుంటున్నారని రమేష్ ప్రకటన ద్వారా తెలిపారు. ధనికులు వద్ద అసైన్మెంట్ భూమి ఉంది అది భూమి లేని పేదలకు ఇప్పించాలి అప్పుడు పార్కుల కోసం పట్టా ఉన్న ఇండ్ల స్థలాలను లాక్కున్నారని ఇప్పుడు కొంత మందికి పట్టా ఉన్న సాగు భూమిని లాక్కుందామని చూస్తున్నారని తెలిపారు.పేదల హక్కుల కోసం న్యాయ పోరాటం చేస్తాం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని అవసరమైతే కోర్టు మెట్లు ఎక్కుతామని దళిత సంఘం నాయకుడు మంథని రమేష్ దళిత్ నాయకులు(రీసెర్చ్ స్కాలర్) అన్నారు.

## ఘనంగా గణేష్ నిమజ్జనం

**ప్రజాపక్షం/శంకరపట్నం:** నవరాత్రులు భక్తుల చేత పూజలందుకొని నిమజ్జనానికి గణనాదులు బయలుదేరాయి.భక్తులు అత్యంత భక్తిశ్రద్దలతో నవరాత్రులు గణనాదులకు పూజలు చేశారు.వాహనాలను ప్రత్యేకంగా అలంకరించి గణనాదులను వాహనంలో కొలువు తీర్చి ఊరేగింపుగా తీసుకెళ్లి భక్తుల ఆటపాటలతో భజనల మధ్య గణనాదులను నిమజ్జనానికి తీసుకు వెళుతున్నారు.

## కోతుల బీభత్సం.. వృద్ధుడికి తీవ్ర గాయాలు

**ప్రజాపక్షం/హుజురాబాద్ :** హుజురాబాద్‌లో కోతుల బెడద రోజు రోజుకు ఎక్కువ అవుతుంది. పట్టణంలోని పోచమ్మ కాలనీలో శుక్రవారం కోతుల దాడిలో ఒకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. కాలనీ వాసులు తెలిపిన వివరాల ప్రకారం పోచమ్మ వాడకు చెందిన తాళ్లపల్లి సారయ్య ఇంటి వెనుకాలో పని నిమిత్తం రాగా వెనకాలే ఉన్న కోతుల గుంపు ఒక్కసారిగా దాడి చేయడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గతంలో కూడా ఇలాంటి దాడులు అనేకసార్లు జరిగాయని, చాలా మంది గాయాలపాలయ్యారు. ఈ మధ్యనే ఉపేందర్ అనే వృద్ధున్ని కోతులు గాయపర్చగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. ప్రతి నిత్యం కోతుల బాధతో భయపడుకుంటూ జీవించాల్సి వస్తుందని, కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు మున్సిపల్ సిబ్బంది ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి కోతుల బెడద నుండి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## బిర్లా ఓపెన్ మైండ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఘనంగా టీచర్స్‌డే వేడుకలు

**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** భారతదేశపు మాజీ రాష్ట్రపతి, గొప్పవిద్యావేత్త డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవం సంధర్బంగా బిర్లా ఓపెన్ మైండ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సంధర్బంగా పాఠశాల ప్రిన్సిపల్ భబిత విశ్వనాథన్ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినిలను ప్రత్యేకంగా సన్మానించి వారి సేవలను ప్రశంసిస్తూ విలువైన సందేశాన్ని అందించారు. గురువుల పాత్ర మన సమాజంలో ఎంతో కీలకమైందని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిద్దడంలో వారు ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ఈ తరహా కార్యక్రమాలు విద్యార్థుల్లో గురువుల పట్ల గౌరవభవాన్ని పెంపొందిస్తాయని పాఠశాల యాజమాన్యం పేర్కొంది.

## పారమిత వరల్డ్ స్కూల్ ప్రిన్సిపాల్‌కు గురుబ్రహ్మ అవార్డు

**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** అల్గునూర్‌లోని పారమిత వరల్డ్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీకర్ మొహరిర్‌కు ప్రతిష్టాత్మకమైన గురుబ్రహ్మ అవార్డు లభించింది. ఎస్ఆర్ఎఫ్ నిర్వహించిన ఒలంపియాడ్ టెస్ట్‌లో విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు ప్రధానం చేశారు. ఉపాధ్యాయుల దినోత్సవం సంధర్బంగా హైదరాబాదులోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రాంగణంలో జరిగిన గురుబ్రహ్మ అవార్డు మహోత్సవంలో ప్రముఖ సామాజికవేత్త డా.జయప్రకాష్ నారాయణ చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును అందుకున్నారు. ఈ అవార్డు పొందిన ప్రిన్సిపాల్ శ్రీకర్‌ను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా.ఇ.ప్రసాదరావు, డైరెక్టర్లు ప్రసూన, అనూకర్‌రావు, వియుయం ప్రసాద్, రష్మిత, టి.యస్‌వి రమణ, రాకేష్, హన్మంతరావు, ఉపాద్యాయుని,ఉపాధ్యాయులు అభినందించారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం

**ప్రజాపక్షం/రామడుగు:** లయన్స్ క్లబ్ గోపాల్‌రావు పేట ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు పురస్కరించుకుని ముగ్గురు ఉపాధ్యాయులు భర్కత్ అలీ, నేరెళ్ల అజయ్, దాసరి అజయ్‌లను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్‌లు హన్మాండ్ల రాజిరెడ్డి, అనంతుల శివప్రసాద్‌ల జన్మదినం సంధర్బంగా గోపాల్‌రావుపేట మార్కెట్‌లో ప్లాస్టిక్ రహిత సమాజం కోసం క్లాత్ బ్యాగ్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు రాంపల్లి శ్రీనివాస్, సెక్రటరీ పాకాల రాములు, కోశాధికారి గొడుగు అంజి యాదవ్, సుందర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, మూల అనంతరెడ్డి, రాజిరెడ్డి, పబ్బతి మల్లారెడ్డి, గ్రామస్తులున్నారు.

# సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** పెద్దపల్లి అమర్ నగర్ చౌరస్తా వద్ద గల స్వర్గీయ సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహానికి ఉపాధ్యాయులు, స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయరమణా రావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పెద్దపల్లి సిరి ఫంక్షన్ హాల్లో పెద్దపల్లి రెసిడెన్షియల్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వర్గీయ సర్వేపల్లి రాధాకృష్ణ గొప్పతనాన్ని వివరిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి, ఉపాధ్యాయులకు అందిస్తున్న సేవలను వివరించారు. అనంతరం ఎమ్మెల్యే విజయరమణ రావును ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.తదుపరి ఉత్తమ ప్రతిభ కనబరిచి పెద్దపల్లిలో నివాసం ఉంటున్న 70 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి సన్మానించారు. ఈ సమావేశంలో డీసీఈబీ సెక్రటరీ వాలుక హనుమంతు, పెద్దపల్లి మండల విద్యాధికారి సురేందర్ కుమార్, గవర్నమెంట్ ఎగ్జామ్స్ అసిస్టెంట్ కమీషనర్ రాంరెడ్డి, సీనియర్ హెడ్ మాస్టర్ చాట్ల ఆగయ్య, పెద్దపల్లి రెసిడెంట్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సాదుల వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రటరీ వేగోళం సత్యనారాయణ, ట్రెజరర్ కర్రే ప్రవీణ్, ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, రామస్వామి, కార్యవర్గ సభ్యులు కిషన్ రెడ్డి, సంపత్ రెడ్డి, కనకయ్య, ఫణిందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ప్రధానోపాధ్యాయులు, రెసిడెన్షియల్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు, సభ్యులు, ఉపాధ్యాయులు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## మద్యం సీసాలను పట్టుకున్న పోలీసులు

**ప్రజాపక్షం/కొత్తపల్లి:** అనుమతులు లేకుండా మద్యం అమ్ముతున్న వ్యక్తిని కరీంనగర్ రూరల్ పోలీసులు పట్టుకున్నారు. కరీంనగర్ రూరల్ సిఐ ఎ.నిరంజన్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బొమ్మకల్ గ్రామంలో చల్మెడ ఆనంద రావు ఆసుపత్రి ముందు అశ్వత్థామ ఫాస్ట్ ఫుడ్ సెంటర్‌లో బెజ్జంకి శివశంకర్ అనే వ్యక్తి మద్యం అమ్ముతుండగా పోలీసులు పట్టుకుని అతని వద్ద నుంచి 56 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ మద సీసాల విలువ సుమారు పది వేల వరకు ఉంటుందన్నారు. కరీంనగర్‌లో వినాయక నిమజ్జనం నేపథ్యంలో మద్యం అమ్మకూడదని నిషేధం ఉన్నప్పటికీ అక్రమంగా మద్యం అమ్ముతున్న శివశంకర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ నిరంజన్ రెడ్డి చెప్పారు.

## వినాయక విగ్రహ దాతలకు సన్మానం

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామంలోని గల్లీకా గణేష్ మండపంవద్ద విఘ్నేశ్వరుని విగ్రహ దాత అయినా వంగ తిరుపతి స్వప్న దంపతులకు వినాయక మండప కమిటీ ఆధ్వర్యంలో వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పోతిపెద్ది కిషన్ రెడ్డి,మాజీ సర్పంచ్ ఇల్లందుల అశోక్ గౌడ్, ముస్కే సదానందం, దాసరి రవీందర్ గౌడ్, ఇల్లందుల రవీందర్ గౌడ్, కెంగేర్ల లచ్చులు, ఇల్లందుల అరవింద్ గౌడ్, కందికట్ల శంకర్, ఇల్లందుల శశిధర్ గౌడ్, ఇల్లందుల మహర్షి గౌడ్, ఓగులవేణి ఈశ్వర్ గౌడ్, ముస్కె నితిన్,కందికట్ల గణేష్,నాగుల రాజయ్య, కందికట్ల అజయ్ తోపాటు తదితరులు ఉన్నారు.

## క్యాన్సర్ వ్యాధితో యువకుడు మృతి

**ప్రజాపక్షం/వీర్నపల్లి:** మండల కేంద్రంలోని వన్‌పల్లి గ్రామానికి చెందిన జింక బాబు (ప్రభాస్) అనే 23 సంవత్సరాల యువకుడు క్యాన్సర్ వ్యాధితో శుక్రవారం ఉదయం మరణించాడు. వివరాల్లోకి వెళితే గత మూడు సంవత్సరాల నుండి బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్న అతనికి హైదారాబాద్‌లోని ఓ క్యాన్సర్ హస్పిటల్‌లో చికిత్స అందించారు, చికిత్స కోసం తల్లిదండ్రులు తమకున్న ఎకరం పోలాన్ని అమ్మి 15 లక్షల వరకు ఖర్చు చేసిన వ్యాధి నయం కాలేదని స్థానికులు తెలిపారు. ఉన్న ఎకరం పోలం అమ్మి కూలీ పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్న తండ్రి ప్రభుత్వ సాయం కోసం పలుమార్లు అధికారులను కోరిన ఎటువంటి సాహాయం అందలేదని, ఒకవేళ ప్రభుత్వ సహాయం అంది ఉంటే తమ కొడుకు బ్రతికేవాడని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కొడుకు వైద్యం కోసం సర్వం కొల్పోయిన ఆ కుంటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## క్లిష్టమైన శస్త్ర చికిత్స విజయవంతం చేసిన పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** రూక్లిష్టమైన శస్త్ర చికిత్సను పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది విజయవంతం చేశారని పెద్దపెల్లి ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ కే శ్రీధర్ తెలిపారు. శుక్రవారం రోజునగోపయ్య పల్లి గ్రామానికి చెందిన దుర్గం మహేందర్ అనే ప్లంబర్ కార్మికుడు ప్లంబింగ్ పని చేస్తూ కట్టర్ వల్ల అతని ఎడమ పాదం తెగిపోయి మరియు లోపల నరాలు కూడా తెగి మొత్తం పాదం నుజ్జు నుజ్జు అవడం జరిగింది. వెంటనే అతనిని పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురావడం జరిగింది. ఇలాంటి గాయం చాలా జటిలము మరియు శస్త్ర చికిత్స చేయడం కూడా చాలా రిస్క్ తో కూడుకున్నది. అయినప్పటికి ఎముకల వైద్య నిపుణులు అయినా డా. కె. శ్రీనివాస్ రెడ్డి త్వరగా స్పందించి ఆ పేషెంట్ కు తెగిన నరాలను అతికించి, విరిగిన ఎముకలను కూడా అతికించడం జరిగింది. ఇలాంటి అరుదైన మరియు కష్టమైన ఆపరేషను మన పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చేయడం జరిగింది. కావున పెద్దపల్లి ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రి లోని సేవలను వినియోగించుకోవాలి అని అస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా. కె. శ్రీధర్ తెలిపారు అలాగే అరుదైన శస్త్ర చికిత్స చేసిన డా. కె. శ్రీనివాస్ రెడ్డి మరియు డా. కృష్ణ వేణిల వైద్య బృందాన్ని అభినందించడము జరిగింది. అలాగే ఈ విషయం తెలుసుకున్న పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు కూడా వైద్య బృందాన్ని ప్రత్యేకంగా అభినందించడం జరిగిందని తెలిపారు.

## మైనింగ్ శాఖ నిర్లక్ష్యం..కనుమరుగవుతున్న గుట్టలు

**ప్రజాపక్షం/ముత్తారం :** మైనింగ్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలో కనుమరుగవుతున్నాయి. ముత్తారం మండలంలోని పారుపల్లి పంచాయతీ శాలగుండ్లపల్లి పరిధిలో ప్రభుత్వ భూమిలో ఉన్న గుట్టలకు సంబంధించి మట్టిని అక్రమార్కులు దోచేస్తున్నారు. గత నెల 14వ తేదీ నుంచి గ్రీన్ ఫీల్డ్ హైవేకు సంబంధించి గుత్తేదారుడు రోడ్డు నిర్మాణం కోసం శాలగుండ్లపల్లి గుట్ట నుంచి మట్టిని రాత్రి వేళల్లో తీయడం ప్రారంభించాడు. దీనిపై విలేఖరి జిల్లా మైనింగ్ ఎడిని వివరణ కోరగా, సదరు గుత్తేదారు 60 రోజుల పాటు గుట్ట నుంచి మట్టి తీసుకునేందుకు అనుమతులు పొందాడని తెలిపారు. మైనింగ్ శాఖ నిబంధనల ప్రకారం అనుమతులు ఉంటే మట్టి తరలింపునకు రాత్రి వేళల్లో ఏ విధంగా మట్టిని తరలిస్తారని ఎడిని వివరణ కోరగా, రోజులో 24 గంటలు ఎప్పుడెనా మట్టిని తీసుకునేందుకు అవకాశం ఉంటుందని ఎడీ తెలిపారు. ఒక వేళ ఆ గ్రామస్తులు ఎవరైనా అభ్యంతరాలు తెలిపితే నిర్ణీత సమయం ఉదయం 6 నుంచి సాయంత్రం 6గంటల లోపు మాత్రమే మట్టి తరలింపు చేపట్టాల్సి ఉంటుందని ఎడి తెలిపారు. ఇది ఇలా ఉండగా మూడవ తేదీ బుధవారం రాత్రి మైనింగ్ ఎడి మట్టి తరలిస్తున్న 3 టిప్పర్లను పట్టుకొని ముత్తారం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అయితే అనుమతులు తీసుకున్నారని ఒక వైపు చెబుతూనే మరోవైపు మట్టి తరలిస్తున్న 3 టిప్పర్లను పట్టుకొని స్టేషన్ తరలించడంలో అంతర్యం ఏమిటో ఆ శాఖ అధికారులకే తెలియాల్సి ఉంది. కాగా, శుక్రవారం మళ్లీ మైనింగ్ ఎడిని ఈ విషయంపై విలేఖరి వివరణ కోరగా, ఖమ్మంపల్లి వద్ద ఓ గుట్టకు, ఓసిపి వద్ద మట్టి కోసం మాత్రమే అనుమతులు పొందారని, శాలగుండ్లపల్లి వద్ద అనుమతులు లేవని మాట మార్చి ఎడి బదులు ఇచ్చారు. ఓ జిల్లా స్థాయి అధికారే ఈ విధంగా మాట మార్చి చెప్పడం పలు అనుమానాలను రేకెత్తిస్తుంది. ఇప్పటికైనా అక్రమ మట్టి తరలింపునకు అడ్డుకట్టవేయాల్సి అవసరం ఉంది.

## అంగరంగ వైభవంగా గణ నాథులు నిమజ్జన శోభాయాత్ర



**ప్రజాపక్షం/ముత్తారం :** వినయక చవితి వేడుకలకు కొలువుదీరి భక్తిశ్రద్ధలతో తొమ్మిది రోజులపాటు పూజలందుకున్న గణ నాథులు శుక్రవారం భక్తుల కేరింతల నడుమ మానేరు వాగు ఒడికి చేరుకున్నారు.పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామపంచాయతీ గ్రామాల్లో కొలువుదీరిన గణనాథులు శుక్రవారం నిమజ్జన శోభయాత్ర, నిమజ్జన కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని ఉత్సవ కమిటీలవారు అంగరంగ వైభవంగా రంగులు చల్లుకుంటూ నిమజ్జనానికి విగ్రహాలను తరలించారు. మరికొందరు వినాయక విగ్రహాల వెంట మేళాలతో కోలాటం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎక్కడ ఎలాంటి ఘటనలు జరుగకుండా ముత్తారం ఎస్సై నరేష్ వారి సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.అడవిరాంపూర్, పారుపల్లి, ఓడేడు, ఖమ్మంపల్లి,ముత్తారం గ్రామాల్లోని గణపతులను మానేరు వాగులో నిమర్జనం చేయగా మిగతా గ్రామాల్లోని గణనాధులను ఆయా గ్రామాల్లోని చెరువుల్లో నిమర్జనం చేశారు. కార్యక్రమంలో వినాయక మండప నిర్వహణతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అధికారుల ఆదేశాలు బేఖాతరు చేస్తూ మద్యం విక్రయాలు

**ప్రజాపక్షం/ముస్తాబాద్ :** ముస్తాబాద్ మండలంలో జోరుగా మద్యం విక్రయాలు కొనసాగుతూనే ఉన్నాయి. ప్రభుత్వం ఒక వైపు వినాయక నిమజ్జనం సందర్భంగా వైన్ షాపులు మూసివేయాలని ఆదేశాలు జారీ చేసినా గానీగ్రామాల్లో మాత్రం అధికారుల ఆదేశాలు బేఖాతరు చేస్తూ బెల్ట్ షాపులో విచ్చలవిడిగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయి.అంతే కాకుండా రెండుమూడు రోజులకు మద్యం అధిక ధరలకు అమ్ముకుంటున్నారు. అబ్కారీ శాఖ అధికారులు మాత్రం గ్రామాల్లో బెల్ట్ షాపులపై తనికీ చేయకపోవడం శోచనీయం. ఇక్కడ కొసమెరపు ఏంటంటే బెల్ట్ షాపుల యజమానులు మద్యాన్ని అధిక ధరలకు అమ్మి, అబ్కారీ శాఖ అధికారులకు మామూళ్లు ఇస్తున్నాము అందుకే రేట్లు పెంచాల్సి వచ్చిందని అనడం గమనర్హం.

## భక్తిశ్రద్ధలతో గణనాధుల నిమజ్జనం

**ప్రజాపక్షం/కొత్తపల్లి:** గణపతి బొప్ప మోరియా అంటూ నవరాత్రులు పూజలు అందుకున్న గణపయ్య గంగమ్మ ఒడికి చేరుకున్నారు. కొత్తపెల్లి మండలంలోని కొత్తపల్లి చెరువు, చింతకుంట ఎస్సారెస్పీ కాలువలో శుక్రవారం భక్తుల రద్దీ వల్ల మధ్యాహ్నం నుంచి నిమజ్జన వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ నిమజ్జనం వేడుకలను హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ గణనాథులకు ప్రత్యేక పూజలు చేసి నిమజ్జన పాయింట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులకు పకడ్బందీ ఏర్పాట్లపై దిశానిర్దేశం చేయగా సిపి గౌష్ ఆలం ఆద్వర్యంలో పోలీసులు ట్రాఫిక్ అంతరాయం తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టారు.

### చొప్పదండిలో

**ప్రజాపక్షం/చొప్పదండి:** చొప్పదండి పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో శుక్రవారం వినాయకుడి నిమజ్జన ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు పూజలు అందుకున్న గణనాధులను ఉత్సాహంగా ఊరేగింపు చేపట్టి నిమజ్జనానికి తరలించారు. పురపాలక సంస్థ కమిషనర్ కె.నాగరాజు నవోదయ ముందున్న ఎస్సారెస్పీ కెనాల్ ఘాట్ వద్ద పారిశుద్ధ్యంతో పాటు వివిధ ఏర్పాట్లు చేశారు. చెత్త తొలగింపుకు ప్రత్యేక సిబ్బందిని నియమించారు. పురవీధులు గణపతి బప్పా మోరియా అంటూ మార్మోగాయి. డిజె పాటలతో డప్పు చప్పుళ్లతో ప్రతి ఒక్కరు చిందులు వేస్తూ గణనాధున్ని సాగనంపారు. నిమజ్జన ఘాట్ వద్ద ఫైర్ సిబ్బంది, మెడికల్ సిబ్బంది తమ సేవలను అందించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ నరేష్‌రెడ్డి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే హిందూ ఉత్సవ సమితి ఆద్వర్యంలో సామూహిక వినాయక నిమజ్జనం రథయాత్ర నిర్వహించారు.

## భక్తులకు మంచినీళ్లు, చల్లని పానీయాలు అందించిన లక్ష్య స్కూల్ యాజమాన్యం

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** వినాయక నిమజ్జనం సందర్భంగా పెద్దపెల్లి పట్టణానికి చెందిన లక్ష్య స్కూల్ యాజమాన్యం భక్తులకు మంచి నీళ్లు, చల్లని పానీయాలు అందించడం సంతోషదాయకమని పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్ అన్నారు. శుక్రవారం రోజున స్థానిక జండా చౌరస్తా వద్ద భక్తుల సౌకర్యార్థం మంచినీళ్లను,చల్లని పానీయాలను అందించడం జరిగిందని పాఠశాల చైర్మన్ ముస్తాక్ అలీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది,పలువురు మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎడపల్లి మండలంలో ఘనంగా మిలాద్ ఉన్ నబీ

**ప్రజాపక్షం/ఎడపల్లి:** ఎడపల్లి మండలంలోని పలు గ్రామాల్లో మహ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా శుక్రవారం మిలాద్ ఉన్ నబీ గా ముస్లింలు జరుపుకున్నారు. ఒకరోజు ముందు రాత్రి నుంచి మజీదుల్లో ప్రవక్త చేసిన సేవల గురించి, ఇస్లాం మత స్థాపన గూర్చి మత బోదకులు వివరించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మత పెద్దలు మాట్లాడుతూ.. ఇస్లాం క్యాలెండర్ ప్రకారం మూడో నెల రవీ ఆల్ అవ్వల్‌లో పౌర్ణమి ముందురోజు మహ్మద్ ప్రవక్త జన్మించినట్టు భావిస్తారని, విశ్వ ప్రవక్త మహ్మద్ కేవలం ముస్లింల కోసం కాదని సర్వకోటి జీవ రాశులకు విశ్వానికి ప్రవక్తగా అల్లాహ్ నియమించారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

**ప్రజాపక్షం/ముస్తాబాద్ :** దేశంలోని పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ప్రజలు నిత్యం వాడే నిత్యవసర వస్తువుల పైన కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని తగ్గించడం హర్షణీయమని ముస్తాబాద్ మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు సౌల్ల క్రాంతి అన్నారు. అందుకు కృతజ్ఞతగా మండల కేంద్రంలో వివేకానంద విగ్రహం వద్ద శుక్రవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. స్వదేశీ వస్తు వినియోగంతో దేశ ఆర్థిక వ్యవస్థ మరింత బలపడుతుందని ప్రధాని ఇచ్చిన పిలుపును ప్రతి ఒక్కరు ఆచరించాలని క్రాంతి కోరారు. ఈ కార్యక్రమంలో మల్లారపు సంతోష్ రెడ్డి, బాద నరేష్, పాల్గొన్నారు.

# పూర్తైన వినాయక నిమజ్జనోత్సవాలు

**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని ఆయా గ్రామాలలో శుక్రవారం వినాయక నిమజ్జనోత్సవాలు శుక్రవారంతో పూర్తయ్యాయి. మోర్తాడ్ మండల కేంద్రంలో గత తొమ్మిది రోజుల పాటు నిత్యం ఉదయం, రాత్రి, ఎంతో భక్తితో పూజలు అందుకున్న వినాయక ప్రతిమలను గ్రామస్తులు గురు, శుక్రవారాలలో రెండు రోజుల పాటు గ్రామంలోని ప్రజలంతా భక్తిశ్రద్ధలతో ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రధాన వీధుల గుండా వినాయక ప్రతిమలను భాజా భజంత్రీలతో ఊరేగిస్తూ శుక్రవారం జిల్లాలోనే అతిపెద్ద చెరువు అయినా ముసలమ్మ చెరువులో నిమజ్జనం చేశారు. ఈ నిమజ్జనోత్సవాలకు గ్రామ అభివృద్ధి కమిటీ వారు గ్రామంలో వినాయక విగ్రహాలను తీసుకెళ్లి ప్రధాన వీధులను ఎత్తు పల్లాలు లేకుండా ట్రాక్టర్ల సహాయంతో చదును చేయించారు. ముసలమ్మ చెరువు వరకు రోడ్డును ఎంపీడీవో తిరుమల, ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శి సైపోద్దీన్ పరిశీలించారు. కార్యదర్శి తన సిబ్బందితో వినాయక విగ్రహాలను తీసుకెళ్లే ప్రధాన వీధులతో పాటు ముసలమ్మ చెరువు వరకు రోడ్డు వెంబడి విద్యుత్ దీపాలు అలంకరణ చేయించారు. దీంతో రాత్రి సమయంలో వినాయక విగ్రహాలను తరలించిన వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా అయిందని వినాయక మండల సభ్యులు తెలిపారు. అలాగే మోర్తాడ్ ఎస్ఐ రాము, ఆధ్వర్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు. ఇది ఏమైనా గ్రామంలో శాంతియుతంగా పండుగ జరగడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

## సంఘ సభ్యత్వం అందజేత

**ప్రజాపక్షం/సారంగాపూర్ :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామంలో శుక్రవారం యాదవుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకోవడానికి నిరంతరం పోరాటం కొనసాగిస్తామని యాదవ సంఘం అడ్‌హాక్ కమిటీ జగిత్యాల జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు గనవేని మల్లేశ్ యాదవ్ అన్నారు. అనంతరం యాదవ సంఘం సమావేశంలో వారు మాట్లాడుతూ 24 మందికి సభ్యత్వాలు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొసివేని రాజేందర్, ముంథ్ల రాజమల్లు, మహేష్, హరీష్, గంగన్న, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## హరికృష్ణకు దళితరత్న అవార్డు

**ప్రజాపక్షం/నిజామాబాద్:** నిరంతరం దళిత సమాజం కోసం పోరాడుతున్న కలం వీరుడు టి.హరికృష్ణను దళితరత్న అవార్డుతో సత్కరించారు. శుక్రవారం సికింద్రాబాద్‌లో నిర్వహించిన టిఎంఆర్‌పిఎస్ రాష్ట్ర ముఖ్య కార్యకర్తల సమావేశంలో పత్రికా రంగంలో నిరంతరం దళిత సమాజం కోసం పోరాడుతున్న కలం వీరుడు టి.హరికృష్ణను మహనీయుల ఉత్సవాల కమిటీ చైర్మన్ ఇటుక రాజు మాదిగ చేతుల మీదుగా దళితరత్న అవార్డుతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఇటుక రాజు మాదిగ మాట్లాడుతూ దళిత సమాజం, ముఖ్యంగా మాలమాదిగలు ఎదుర్కొంటున్న అన్యాయం, అణచివేతపై హరికృష్ణ గళమెత్తి కలంను కలంను ఆయుధంగా మలుచుకుని ఎప్పటికప్పుడు సమాజానికి అండగా నిలుస్తున్నారన్నారు. ఈ సత్కారం కోసం సహకరించిన జిల్లా కమిటీ అధ్యక్షులు మల్లని శివ మాదిగక హరికృష్ణ ధన్యవాదాలు తెలిపారు.

## పాతికేళ్లు దాటినా గురువులను గుర్తుంచుకుని సన్మానం

**ప్రజాపక్షం/నిజామాబాద్:** చదువు చెప్పి పాతికేళ్లు దాటినా గురువులను గుర్తుంచుకుని సన్మానించడం గొప్ప విషయమని చింతల శ్రీనివాన గుప్తా అన్నారు. శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని పద్మనగర్‌లోని వివేకానంద విద్యాలయం 1997–98 పూర్వ విద్యార్థులు తమ గురువుల స్వగృహానికి వెళ్లి వారి ఆశీస్సులు పొంది శాలువ మిఠాయిలతో సత్కరించారు. ప్రస్తుతం బోర్గాం(పి) పాఠశాలలో పని చేస్తున్న గురువు చింతల శ్రీనివాస్గుప్త మాట్లాడుతూ పాతికేళ్లు దాటినా చిన్ననాటి గురువులను గుర్తించుకుని సన్మానించడం సంతోషదాయకమని గురువులను స్మరించుకునే శిష్యులకు ఎల్లప్పుడూ ఎదుగుదల ఉంటుందన్నారు. తాను రాసిన శ్రీ విలాస శతకం, చిగురింతలు, పుస్తకాలను వారికి బహూకరించి, విద్యార్థులందరిని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. కార్యక్రమంలో విద్యార్థులు శ్రీనివాస్, వినాయక్, సదానంద్, అమరదీప్, సునీల్, శ్రీధర్ ఉన్నారు.

## గంగమ్మ ఒడికి గణనాథుడు



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** తొమ్మిది రోజుల పాటు దూప ,దీప నైవేద్యాలతో విశేష పూజలు అందుకున్న బొజ్జ గణపయ్య గంగమ్మ ఒడికి చేరాడు.విగ్నేశ్వరుడికి శుక్రవారం భక్తులు ఘనంగా వీడ్కోలు పలికారు .జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో నిమజ్జన ప్రక్రియ వైభవంగా సాగింది.మండల కేంద్రంలో పద్మశాలి సంఘం భవనంలో గత 8 సంవత్సరాలు మట్టి గణపతిని ప్రతిష్టించడం జరుగుతుంది .వాడ వాడల ప్రతిష్టించిన ప్రతిమలను అందంగా అలంకరించిన వాహనాల్లో తరలిస్తూ ఉత్సాహంగా సాగిన శోభ యాత్రలో ,డీజేలు,బ్యాండ్ మేళాలు, డప్పు చప్పుల కనుగుణంగా యువతి యువకులు నృత్యాలు చేశారు . మహిళలు దాండియా , కోలాటాలు ఆడి సందడి చేశారు .జై బోలో గణేష్ మహారాజ్ కి , గణపతి బప్పా మోరియా అంటూ నినాదాలతో ప్రధాన వీధులన్నీ మారుమోగాయి .గోదావరి ,వాగులు ,చెరువుల్లో నిమజ్జనం చేసి వెళ్లిరా ,విగ్నేశ్వర అంటూ సాగనంపారు.మండలంలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది తో బందోబస్తు నిర్వహించారు.

## శ్రీరాములపల్లెలో వైద్య శిబిరం

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలో విష జ్వరాలు విజృంభిస్తున్నాయి. మలేరియా ,డెంగ్యూ ,వైరల్ జ్వరాలతో రోజురోజుకు పెరగడంతో మండల ప్రజలు పోతున్నారు.కొన్ని రోజుల నుంచి వాతావరణం లో వచ్చిన మార్పులకు తోడు తాగునీటి పథకాల నిర్వహణ లోపం ,పడకేసిన పారిశుద్యం ,వ్యక్తిగత పరిశుభ్రత పాటించకపోవడంతో జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని శ్రీరాముల పల్లి గ్రామంలోని ప్రజలు సీజనల్ విష జ్వరాల బారిన పడడంతో మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని శ్రీరాములపల్లి గ్రామంలో శుక్రవారం మండల వైద్యాధికారి డా .శ్రీకాంత్ , హెల్త్ సూపర్వైజర్ నరేందర్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు.జ్వర పీడితుల వివరాలను నమోదు చేసుకుని వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు .21 మంది రక్త నమూనాలు సేకరించి రక్త పరీక్షలు చేశారు. 16 మందికి మలేరియా ,17 మందికి రాపిడ్ డెంగ్యూ టెస్ట్ లు నిర్వహించగా వారికి సాధారణ వైరల్ ఫీవర్ గా నమోదయ్యాయి. గ్రామంలో 81 మంది గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులు పంపిణీ చేశారు .ఈ సందర్భంగా డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. నీరు నిల్వ ఉన్న ,ప్రాంతాల్లో దోమలు అభివృద్ధి చెందుతాయన్నారు .వాటి వల్ల డెంగ్యూ ,మలేరియా ,టైఫాయిడ్ వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు .ప్రజలు కాచి చల్లార్చిన నీటిని తాగాలన్నారు .ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి శ్రీకాంత్ ,హెల్త్ సూపర్వైజర్ నరేందర్ ,పోచమ్మ , శారద, ఏఎన్ఎంలు ,ఆశ కార్యకర్తలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కన్నుల పండువగా వినాయక నిమజ్జనం



**ప్రజాపక్షం / సారంగాపూర్ :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా తొమ్మిది రోజులు తీరొక్క సాంస్కృతిక కార్యక్రమాలతో గ్రామ గ్రామానా గణేష్ ఉత్సవాలు ఘనంగా జరిగగా శుక్రవారం సాంప్రదాయ బద్ధంగా శోభాయాత్రతో గంగమ్మ ఒడికి గణనాథులు చేరాయి. గ్రామాలలో యువజన సంఘాలు, కుల సంఘాలు, చిన్నారులు ఏర్పాటు చేయగా, గణేష్ మండపం నిర్వాహకులు వివిధ రూపాల్లో ఏర్పాటు చేసిన గణనాథులను ప్రత్యేక వాహనాల ద్వారా చక్కడి అలంకరణను చేసి సాంప్రదాయ వస్త్రాలను ధరించి భజన పాటలు సాంస్కృతిక కార్యక్రమాలు ఒగ్గ కళాకారుల నృత్యాలు, చిన్నారుల వేషధారణ, మహిళలు, చిన్నారులు కోలాట నృత్యాలు మధ్య శోభాయాత్ర నిర్వహించి సమీపంలోని చెరువులు, కుంటలతో పాటు అందుబాటులో ఉన్న నదీ తీరాలలో గణనాథులను నిమజ్జనం చేశారు. పెంబట్ల గ్రామంలో మహిళలు వాడ వాడలలో వినాయకుని పల్లకీలో ఊరేగింపు చేశారు. శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన గణనాథుడి నిమజ్జనం కన్నుల పండువగా కొనసాగింది. ఆలయ ఈవో వి. అనూష, అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించిన తదుపరి గణేశుడిని నిమజ్జనం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తు అప్రమత్త చర్యలు చేపట్టి నిమజ్జన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై గీత, సింగిల్ విండో చైర్మన్లు మల్లారెడ్డి, నరసింహ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు కోల శ్రీనివాస్, మనోహర్ రెడ్డి, బొడ్డుపెల్లి రాజన్న, రాజేందర్ రెడ్డి, ఆకుల రాజిరెడ్డి, సురేందర్, రామారావు, వివిధ పార్టీల మండల అధ్యక్షులు కొండ్ర రామచంద్రారెడ్డి, తేలు రాజు, రెంటం జగదీష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవి, సీనియర్ నాయకులు బొడ్డుపల్లి శంకర్, చిరంజీవి, రాజేందర్, ప్రభాకర్, మహేష్, రమేష్, శేఖర్, ఆయా గ్రామాల యువజన సంఘాల పెద్ద మనుషులు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి, శ్రద్ధలతో శోభాయాత్ర నిర్వహించిన అధికారులు, సిబ్బంది

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** వినాయక నవరతి ఉత్సవాల్లో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన గణనాథుడికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శుక్రవారం పూజలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ లోని ఆయా శాఖల అధికారులు, సిబ్బంది వినాయకుడి భక్తి శ్రద్ధలతో శోభాయాత్ర వైభవంగా నిర్వహించారు. సిరిసిల్ల మానేరు తీరంలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఆర్డీవో రాధాభాయ్, కలెక్టరేట్ ఏఓ రాంరెడ్డి, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ రాజం, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్, రాంచందర్, ప్రవీణ్, లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లికార్జునరావు, డీటీసీపీఓ అన్సార్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటిన రిజర్వ్ ఇన్స్పెక్టర్ రమేష్

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన తల్లికొడుకు ద్విచక్రవాహనంపై కరీంనగర్ వైపు వెళ్తుండగా, వెంకట్రావుపల్లి గ్రామ శివారులో వారి వాహనం అదుపుతప్పి పడిపోవడంతో తలకు గాయాలు అయ్యాయి.ఈ సమయంలో డ్యూటీలో భాగంగా అటు వైపు వెళ్తున్న రిజర్వ్ ఇన్స్పెక్టర్ రమేష్ వారిని గమనించి,తన వాహనాన్ని ఆపి హుటాహుటిన తన వాహనంలో కరీంనగర్ తరలిస్తుండగా మార్గమధ్యంలో అంబులెన్స్ చేరుకోవడంతో వారిని అందులో ఎక్కించి కరీంనగర్ ఆసుపత్రికి తరలించేలా సకాలంలో చర్యలు తీసుకొని మానవత్వం చాటారు.

## ఘనంగా ప్రొఫెసర్ కోదండ రాం జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద శుక్రవారం తెలంగాణ జన సమితి పార్టీ నాయకులు ప్రొఫెసర్ కోదండరాం జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం జన్మదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ జన సమితి పార్టీ మండల అధ్యక్షుడు కంతి రమేష్ ,ఆ పార్టీ జిల్లా కార్యదర్శి చింతకుంట శంకర్, మాజీ ఎంపిటిసి గూడ రాజారెడ్డి, తెలంగాణ జన సమితి పార్టీ కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కంతి గంగారెడ్డి, రవి, పాల్గొన్నారు.

## జిఎస్‌టి రద్దుతో సామాన్య ప్రజల్లో ఆనందం

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** ప్రతినిత్యం సామాన్య మధ్యతరగతి కుటుంబాలు వాడుకునే నిత్యవసర వస్తువులపై కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ భారాన్ని తగ్గించేలా ప్రకటించడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని బిజెపి మండల శాఖ అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని మొగిలిపేట గ్రామంలో ప్రధాని నరేంద్ర మోదీ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్, ఇందూరు పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. కేంద్ర పరిధిలో ఉన్న జీఎస్టీ భారాన్ని తగ్గించి రైతులకు ఉపయోగపడే వ్యవసాయ పరికరాలు విద్యార్థులకు ఉపయోగపడే స్టడీ మెటీరియల్ ప్రతి ఒక్కరికి ఉపయోగపడే భీమా సంస్థలపై జీఎస్టీని తగ్గించడం ఎంతో సంతోషదాయకమని మధ్యతరగతి కుటుంబాలకు జీఎస్టీ రద్దుతో ఆర్థికంగా ఉపశమనం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాక్షురాలు ఎర్ర లక్ష్మి , మండల ఉపాధ్యాక్షుడు లవంగ శివ, గ్రామ శాఖ అధ్యక్షుడు శివరాత్రి వెంకటేష్, ఉపాధ్యాక్షుడు ధర్మరాజు, బండి స్వామి గంగారెడ్డి, లింబాద్రి తదితరులు ఉన్నారు.

## నూతన గ్రామపంచాయతీ శంకుస్థాపన

**ప్రజాపక్షం/మాక్లూర్:** మండలంలోని కొత్తపల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ కోసం భూమిపూజ చేశామన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రత్నకుమారి, విశ్వేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ దామోదర్‌రావు, మాజీ ఉపసర్పంచ్ నరేష్, గ్రామపెద్దలు భరత్, విఠల్, రామకృష్ణ, సాయిబాబా, హన్మంతు, బాబి, సుధాకర్, మురళి, దత్తు పాల్గొన్నారు.



# ఆచార్యుల అవార్డుకు డాక్టర్ రాంటెంకి రోషన్ ఎంపిక

**ప్రజాపక్షం/దహేగాం/పెంచికల్ పేట్ :** ఉత్తమ ఆచార్యుల అవార్డుకు ఎంపిక కావడం తనకు గౌరవంగా భావిస్తున్నానని డాక్టర్ రాంటెంకి రోషన్ తెలిపారు. ప్రతి సంవత్సరం లయన్స్ ఇంటర్నేషనల్ (320హెచ్) ఆధ్వర్యంలో నిర్వహించే 'గురు వందన' కార్యక్రమంలో భాగంగా 2025 సంవత్సరానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (బాలుర), క్లస్టర్ యూనివర్సిటీ కర్నూలు రాజనీతి శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ రాంటెంకి రోషన్‌ను ఎంపిక చేసినట్లు నిర్వాహకులు ప్రకటించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని లయన్స్ భవన్‌లో జరిగే రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో ఆయనకు అవార్డును ప్రదానం చేయనున్నారు. విద్యార్థుల్లో ఉత్తమ విలువలతో కూడిన విద్యను పెంపొందిస్తూ, సామాజిక, రాజకీయ నాయకత్వాన్ని అందించడంలో డాక్టర్ రోషన్ విశేష కృషి చేసినందుకు ఈ అవార్డు లభించినట్లు లయన్స్ ప్రతినిధులు పేర్కొన్నారు. కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా దహేగాం మండలంలోని పెసర్ గుంట గ్రామానికి చెందిన ఆయన, భీబ్రా ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక విద్య పూర్తి చేసి, కాగజ్ నగర్, కన్నెపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి, సిర్పూర్‌లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ చదివారు. అనంతరం గిరిరాజ్ కాలేజీలో డిగ్రీ, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్, పీహెచ్డీ పూర్తి చేసి, యూజీసి నెట్ జెఆర్ఎఫ్‌లో అర్హత సాధించారు. ఆపై ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఎంపికై వివిధ ప్రభుత్వ కళాశాలల్లో సేవలందిస్తున్నారు.

మారుమూల గ్రామం నుంచి ఇంతటి ఘనత సాధించినందుకు గ్రామస్తులు, బంధుమిత్రులు, అధ్యాపకులు, అంబేద్కర్ యువజన సంఘ నాయకులు ఆయనను అభినందించారు. విద్యార్థులను ఉన్నత విద్య వైపు దారితీస్తూ, రాజ్యాంగ ఫలాలను ప్రతి ఒక్కరు పొందాలని ప్రేరేపించడం గర్వకారణమని గ్రామస్థులు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం రోషన్ కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో 320హెచ్ గవర్నర్ గంపా నాగేశ్వరరావు, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మల్కాజిగిరి (వెస్ట్) ప్రెసిడెంట్ డాక్టర్ తిరుపతి పాటిల్ సాయిరే, లయన్స్ క్లబ్ సభ్యులు, ఇతర అవార్డు గ్రహీతలు పాల్గొననున్నారు.



# మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం

**ప్రజాపక్షం / తాండూరు :** ప్రజలకు, రైతులకు మేలు చేసేలా నిత్యావసర వస్తువులు, వ్యవసాయ ఉత్పత్తులపై కేంద్ర ప్రభుత్వం జిఎస్‌టిని తగ్గించడం పట్ల తాండూరు మండలం బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. దీనికి కృతజ్ఞతగా శుక్రవారం మండల ఐబి కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి పుట్ట కుమార్ మాట్లాడుతూ, పేద, మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడేలా జిఎస్‌టి తగ్గించడం గొప్ప నిర్ణయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి మహీధర్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి శ్రీకృష్ణదేవరాయలు, ఎస్‌సి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పాగిడి చిరంజీవి, సీనియర్ నాయకులు చిలువేరు శేషగిరి, పులగం తిరుపతి, జిల్లా కార్యవర్గ సభ్యులు సిద్ధం మల్లేష్, సంఘర్ష్ శీతల్, నాయకులు కేశెట్టి విజయ్ కుమార్, ఆవుల చందు, భోనగిరి విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు

# రైల్వే స్టేషన్‌లో వ్యక్తి ఆత్మహత్య

**ప్రజాపక్షం / సిర్పూర్ టి :** సిర్పూర్ కాగజ్‌నగర్ రైల్వే స్టేషన్ ప్లాట్ ఫాం నెంబర్ వన్ వద్ద శుక్రవారం ఉదయం ఒక గుర్తుతెలియని వృద్ధుడు రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. మంచిర్యాల నుంచి బల్లార్ష వైపు వెళ్తున్న రైలు కిందపడి వృద్ధుడి మృతదేహం నుజ్జునుజ్జు అయ్యింది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు వయసు సుమారు 60 నుండి 65 సంవత్సరాలు ఉండవచ్చు. ఆయన వద్ద ఎలాంటి గుర్తింపు ఆధారాలు లభించలేదని, ఎడమ చేతిపై పి. గంగయ్య అని పచ్చబొట్టు, కుడి చేతిపై గుర్తుపట్టలేని పచ్చబొట్టు ఉందని, నల్లని సన్నని గీతలు గల తెల్ల ఫుల్‌షర్ట్, ఆకుపచ్చ గీతల లుంగీ ధరించి ఉన్నాడని తెలిపారు. ఈ సందర్భంగా రైల్వే హెడ్ కానిస్టేబుల్ సురేష్ గౌడ్ మాట్లాడుతూ మృతదేహాన్ని గుర్తింపు కోసం కాగజ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ గదిలో భద్రపరిచామని, సంబంధిత బంధువులు సమాచారం అందించాలి అని కోరారు. సమాచారం ఇవ్వడానికి 9948481902, 8712658596, 8712658605 నంబర్లను సంప్రదించవచ్చని పోలీసులు వెల్లడించారు.

# రికార్డు స్థాయిలో గణనాథుడి లడ్డూ వేలం పాట

**ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ రూరల్ :** కాగజ్‌నగర్ మండలంలోని చింతగూడ కోయవాగు గ్రామంలో నవోదయ గణేష్ మండలిలో గణనాథుడి వద్ద తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు అందుకున్న లడ్డు వేలం పాట రికార్డు స్థాయిలో పలికింది. ఇక్కడి గణనాథుడి లడ్డు చాలా ప్రసిద్ధి చెందిందని, దీనిని దక్కించుకున్న వ్యక్తికి అదృష్టం లభిస్తుందని నమ్మకం ఉండడంతో లడ్డూ వేలం పాటలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని పాట పాడగా అదే గ్రామానికి చెందిన మైద కాలేష్ అనే భక్తులు 1లక్ష11వేల111 రూపాయకులకు పాట పాడి లడ్డూను కైవసం చేసుకున్నాడు. అదే విధంగా కలశం వేలం పాటలో 41వేల 116 రూపాయలకు కాటేవేని కొమురయ్య దక్కించుకున్నాడు. గత సంవత్సరం గణేష్ లడ్డూ



వేలం పాటు రూ.79,116 వేలకు పలుకగా ఈ సంవత్సరం రికార్డు స్థాయిలో రూ. 1లక్షల11వేల111కు పలికింది. వేల పాటను చూడడానికి గ్రామంలోని ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటి సభ్యులు, గ్రామస్థులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# దీసావళి కానుకగా జీఎస్టీ సంస్కరణలు : ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త జీఎస్టీ సంస్కరణలు దేశ ప్రజలకు దీపావళి కానుక అని నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ చారిత్రక నిర్ణయం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని పేర్కొంటూ, ప్రధాని చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా బిజెపి ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే రామారావు పటేల్ మాట్లాడుతూ, జీఎస్టీ తగ్గింపు వల్ల ప్రజలకు పెద్ద ఉపశమనం లభించిందని తెలిపారు.రోజువారీ వాడే హెయిర్ ఆయిల్, షాంపూ, టూత్‌పేస్ట్, బటర్, నెయ్యి వంటి వాటిపై జీఎస్టీ 18, 12 శాతం నుండి కేవలం 5 శాతనికి తగ్గుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముత్యం రెడ్డి, రావుల రామ్నాథ్, చందు తదితరులు పాల్గొన్నారు.

**ఈ తై బజార్ టెండర్ ప్రక్రియను రద్దు చేయాలి**

నిర్మల్ పట్టణంలో తై బజార్ కారణంగా చిన్న చిన్న వ్యాపారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి జిల్లా కలెక్టర్ తో, అదనపు కలెక్టర్‌తో ఇతర అధికారులతో మాట్లాడి పట్టణంలో ఈ తై బజార్ టెండర్ ప్రక్రియను రద్దు చేయాలని తెలపడం జరిగింది.పట్టనంలోని చిన్న చిన్న వ్యాపారులు ఇక నుండి వ్యాపార నిర్వహణ కొరకు ఎటువంటి రుసుము చెల్లించకూడదని, వ్యాపారాలు సాఫీగా కొనసాగించుకోవాలని ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.

# జిఎస్‌టి తగ్గింపుతో పేదలకు తగ్గిన పన్నుల భారం..

## మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యేలు మహేశ్వర్ రెడ్డి, రామరావ్ పటేల్..

**ప్రజాపక్షం/బైంసా :** పేదల సంక్షేమం కోసం ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం పాటు పడుతుందని బిజెఎలీప నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు.శుక్రవారం బైంసా లని ఎస్.ఎస్.జిన్నింగ్ ఫ్యాక్టరీలో వ్యవసాయ యంత్రాల పరికరాలు, విత్తనాలపై, ఇతర వస్తువులపై కేంద్రం 12 నుండి 5శాతానికి తగ్గించడం తో బిజెపి ఆధ్వర్యంలో ప్రధాని మోదీ చిత్ర పటానికి పాలభిషేకం చేసిన సందర్భంగా మాట్లాడారు.జి.ఎస్.టి సంస్కరణలతో రోజు వారి అవసరాలు, పేదలకు ఆరోగ్య పరంగా ఊరట లభించిందన్నారు. కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ కన్వీనర్ తాడేవార్ సాయినాథ్, మాజీ మున్సిపల్ చైర్మన్ బి.గంగాధర్, బిజెపి మండల అధ్యక్షురాలు సిరం సుష్మ రెడ్డి, నాయకులు సోలంకి భీంరావ్, చిన్నారెడ్డి, అప్పాల రాకేష్, భూమేష్, పండిత్ రావ్, కిష్టయ్య, చంద్రకాంత్ పటేల్, బద్దం గంగారెడ్డి ఆయా మండలాల బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# గణనాథునికి వీడ్కోలు

**ప్రజాపక్షం / తాండూర్ :** నవరాత్రులు పూజలు అందుకున్న గణపతికి శుక్రవారం తాండూరు మండలం, ఐబీ కేంద్రంలో భక్తులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా వినాయక నిమజ్జన శోభాయాత్ర అంగరంగ వైభవంగా జరిగింది. శోభాయాత్రలో ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలు, పిల్లలు ఉత్సాహంగా నృత్యాలు, పాటలతో పాల్గొన్నారు. గణపతి బప్పా మోరియా, జై బోలో గణేశ్ అంటూ నినాదాలు చేశారు. యాత్రలు ప్రశాంతంగా సాగాయి. ఐబి కేంద్రంలోని శ్రీ గణేష్ మండలి వద్ద నిర్వహించిన వేలం పాటలో లడ్డూను తాండూరుకు చెందిన బాపూరావు రజిత దంపతులు రూ.51,111కు దక్కించుకున్నారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తాండూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ దేవయ్య, ఎస్‌ఐలు కిరణ్ కుమార్, సౌజన్య తమ సిబ్బందితో భారీ బందోబస్తు నిర్వహించారు.



# గణనాథున్ని దర్శించుకున్న ఎమ్మెల్యేలు

**ప్రజాపక్షం/బైంసా రూరల్ :** బిజెపి శాసనసభ పక్ష నేత నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ శుక్రవారం పాలజ్ గణనాథున్ని దర్శిచుకున్నారు.ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణనాథున్ని దర్శించుకోవడం ఆనందంగా ఉందని, ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని మొక్కుకున్నట్లు చెప్పారు.వీరి వెంట నిర్మల్, ముధోల్, బిజెపి నాయకులు ఉన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం..

**ప్రజాపక్షం/తానూర్ :** మండలంలోని కోలూర్ గ్రామ రెండవ అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు.ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ పవార్ శోభాబాయి మాట్లాడుతూ.మొట్టమొదటిగా చిన్నరులు అంగన్వాడీ కేంద్రాల్లోనే అభ్యసిస్తారని, పిల్లల భవిష్యత్తు అంగన్వాడీ టీచర్లు బాధ్యత ఉంటుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు, గర్భిణీ స్త్రీలు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటల్లో గెలుపోటములు సహజం

**ప్రజాపక్షం / కాసిపేట :** కాసిపేట మండలం, ముత్యంపల్లిలోని శ్రీ సరస్వతి యూత్ గణేశ్ మండలి వద్ద మాజీ వార్డు సభ్యురాలు ఏల్పుల గంగ బుచ్చయ్య ఆధ్వర్యంలో ఆటల పోటీల కార్యక్రమం నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా గంగ బుచ్చయ్య మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆటల పోటీలను నిర్వహిస్తున్నామని, క్రీడల్లో గెలుపోటములు సహజమని అన్నారు. నేటితరం పిల్లలు మొబైల్ ఫోన్లకు బానిసలు కాకుండా బయట ఆటలు ఆడి శారీరకంగా, మానసికంగా ఉత్సాహంగా ఉండాలని సూచించారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి, బాగా చదువుకొని తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. సరస్వతి గణేశ్ మండలి వారు భక్తి శ్రద్ధలతో గణేశుడిని ప్రతిష్ఠించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వైభవంగా గణనాధుని ఊరేగింపు

## మందమర్రి, టి నగర్ కాలనీలో ఆధ్యాత్మిక శోభ

**ప్రజాపక్షం/మందమర్రి :** మందమర్రిలోని టి నగర్ కాలనీలో గణనాధుని నవరాత్రి మహోత్సవాలు ఆధ్యాత్మిక వైభవంతో కనుల పండుగగా జరిగాయి. 1986లో స్థాపించబడిన ఈ మండపంలో నవరాత్రుల పూజలు అందుకున్న వినాయకుడిని శుక్రవారం సాయంత్రం భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఈ సందర్భంగా మేళతాళాలు, డప్పుల మోతలతో పాటు కోలాటాలు, సాంప్రదాయ నృత్యాలతో భక్తులు ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. వీధులు విద్యుద్దీపాలు, పూలతో శోభాయమానంగా మారాయి. అర్చకుల వేదమంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించగా,మహిళలు, యువతులు, చిన్నారులు హారతులు సమర్పించారు. వినాయకుని అనుగ్రహంతో అడ్డంకులు తొలగిపోయి, సకల శుభాలు కలుగుతాయని నమ్మకంతో భక్తులు భక్తి గీతాలు పాడుతూ పండుగలో పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో నిమజ్జనం

**ప్రజాపక్షం / పెంచికలపేట్ :** మండలంలోని చేడ్వాయి, పోతేపల్లె, ఎలకపల్లి, బొంబాయిగూడ, కొండపల్లితో పాటు పలు గ్రామాలలో శుక్రవారం వినాయక నిమజ్జన వేడుకలు ఘనంగా జరిగాయి. నవరాత్రులు పూజలందుకున్న గణనాథుడికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యాలు సమర్పించారు. అనంతరం గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, పిల్లలు కలిసి డీజే పాటలు, భాజా భజంత్రీలతో ర్యాలీగా బయలుదేరి నృత్యాలు చేస్తూ ఊరేగించారు. గ్రామ సమీపంలోని పెద్దవాగు, చెరువుల్లో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఎస్సై అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు నిర్వహించారు.

# తైబజార్..లాభం ఎవరికీ, నష్టం ఎవరకీ..?



**ప్రజాపక్షం/నిర్మల్ :** ప్రతి వారాంతం జరిగే తై బజార్ ఆరంభం నుండి చిన్న వ్యాపారులకు ఉపాధి వేదికగా, వినియోగదారులకు అవసరమైన వస్తువులు ఒకే చోట లభించే అవకాశంగా నిలుస్తూ వచ్చింది.కానీ కాలక్రమంలో ఈ బజార్ అసలు ఉద్దేశ్యం పక్కదారి పడుతూ, లాభనష్టాల సమీకరణం మారిపోయింది.మున్సిపాలిటీ టెండర్ విధానం ద్వారా బజార్‌ను కాంట్రాక్టర్లకు అప్పగించడంతో చిన్న వ్యాపారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు పెరిగాయి.ఒకప్పుడు తక్కువ పెట్టుబడితో వస్తువులు అమ్మి జీవనోపాధి సాగించేవారికి తై బజార్ ఆశ్రయం లాంటిది.కానీ ఇప్పుడు ప్రతి స్టాల్‌కు వసూలవుతున్న రుసుములు, అదనపు చార్జీలు వారి చిన్న లాభాలను గాలిలో కలిపేస్తున్నాయి.రోజువారీగా వస్తువులు అమ్మి బతుకుపెట్టుకునే వారి కష్టానికి మున్సిపాలిటీ ఆదాయం, కాంట్రాక్టర్ల లాభం మూల్యం పెడుతున్నట్టుగా కనిపిస్తోంది. ఈ రుసుముల భారమే వస్తువుల ధరల్లో ప్రతిబింబించడంతో వినియోగదారుల భారం కూడా పెరుగుతోంది. పెద్ద వ్యాపారులు, హోల్‌సెలర్లు మాత్రం ఈ బజార్‌ను అవకాశంగా మార్చుకుంటున్నారు.వారాంతం రోజున వేలాది మంది వినియోగదారులు చేరే కారణంగా వారికి ఎక్కువ అమ్మకాలు జరుగుతున్నాయి. కానీ ఇంతలో చిన్న వ్యాపారులు పెద్ద పోటీ ముందు నిలవలేక నష్టపోతున్నారు. రోడ్లపై రద్దీ, ట్రాఫిక్ సమస్యలు, పార్కింగ్ కష్టాలు కూడా పట్టణ ప్రజలకు అదనపు ఇబ్బందులుగా మారుతున్నాయి. తై బజార్ యొక్క ఉద్దేశం చిన్న వ్యాపారులను వినియోగదారులతో నేరుగా కలపడం.కానీ టెండర్ సిస్టమ్ కారణంగా లాభం కొద్దిమందికి మాత్రమే చేరుతుండగా ఇబ్బందులు ఎక్కువమందికి మిగిలిపోతున్నాయి. పట్టణం ఆర్థిక ధమని అయిన ఈ బజార్ తిరిగి తన అసలు రూపాన్ని దక్కించుకోవాలంటే, టెండర్ విధానాన్ని పున:పరిశీలించడం తప్పనిసరి.చిన్న వ్యాపారుల భారం తగ్గేలా, వినియోగదారులకు న్యాయమైన ధరల్లో వస్తువులు లభించేలా, పట్టణ, వాసులకు ఇబ్బందులు రాకుండా శాస్త్రీయ పద్ధతిలో నిర్వహణ జరగాలి. లేకపోతే తై బజార్ అనే పేరు మిగిలి, దాని ఉద్దేశ్యం మాత్రం కనుమరుగైపోతుంది.



## ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చినవాడు సర్వేపల్లి

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి డి.భోజన సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు అలంకరించి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తికి న్యాయం చేసి, ఉపాధ్యాయ వృత్తి నుంచి అంచలంచెలుగా ఎదిగి, భారత రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ గురించి, తెలియజేసి, ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చిన వ్యక్తి సర్వేపల్లి రాధాకృష్ణను అభివర్ణించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు అందరూ సర్వేపల్లి ల ఉన్నతమైన భావాలు, ఆశయాలు అందిపుచ్చుకొని ఉపాధ్యాయ వృత్తికి పూర్తి న్యాయం చేకూర్చాలని ఉపాధ్యాయులను కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సెక్టొరల్ అధికారులు రాజేశ్వర్, ప్రవీణ్‌కుమార్, లింబాద్రి, జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డ్ సహాయ కార్యదర్శి భానుమూర్తి పాల్గొన్నారు.

## సంపూర్ణ చంద్ర గ్రాహణం ఆలయం మూసివేత



**ప్రజాపక్షం/బాసర :** సంపూర్ణ చంద్ర గ్రహాన్ని పురస్కరించుకొని ఆదివారం మధ్యాహ్నం ఒంటి గంట నుండి శ్రీ జ్ఞాన సరస్వతి దేవి ఆలయం తో పాటు ఉప ఆలయాలను మూసి వేయనున్నట్లు ఆలయ స్థాన చార్యులు ప్రవీణ్, పాటక్, ప్రధాన అర్చకులు సంజు పూజారి ఓ ప్రకటనలో తెలిపారు.ఆదివారం మధ్యాహ్నం ఒంటిగంటకు ఆలయంలోని అమ్మ వార్లకు ఉప ఆలయాలలో మహా నివేదన, హారతి నిర్వహించి మూసివేయనున్నట్లు పేర్కొన్నారు.సోమవారం తెల్లవారుజామున 4 గంటల నుండి భక్తులు జరుపుకొను అభిషేక సేవను రద్దు చేసినట్లు తెలిపారు.గ్రహణ అనంతరం ఆలయం తో పాటు ఉప అలయలను గోదావరి జలలతో సంప్రోక్షణ చేసి ఉదయం 7.30 నుండి ఆర్జిత సేవలు ప్రారంభమవుతాయని అర్చకులు, అధికారులు తెలిపారు.

## పన్నుల భారం తగ్గించిన కేంద్ర ప్రభుత్వం

### ఇన్సూరెన్స్, విద్యార్థుల చదువుకు పూర్తి పన్ను భారం తగ్గింపు..



**ప్రజాపక్షం/ఖానాపూర్ :** ఖానాపూర్ పట్టణంలో ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బిజెపి నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో పేద ప్రజలకు మరింత మేలు చేసే విధంగా తగ్గిన జిఎస్టి పన్ను భారం 18 వరకు, పన్నుభారం 5 తగ్గించి సామాన్యులు, రైతులకు మేలు చేసినందుకు ఇన్సూరెన్స్ భీమా, విద్యార్థుల చదువుకు సంబంధించిన పన్ను మొత్తం ఎత్తివేసిన కేంద్రప్రభుత్వానికి కృతజ్ఞతగా శుక్రవారం బిజెపి ఆధ్వర్యంలో ఖానాపూర్ పట్టణంలోని తెలంగాణ తల్లి చౌరస్తాలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బిజెపి నాయకులు, కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పుప్పాల ఉపేందర్, పట్టణ అధ్యక్షుడు కీర్తి మనోజ్, జిల్లా నాయకులు నల్ల రవీందర్ రెడ్డి, నాయిని సంతోష్, మదిరే శ్రీనివాస్, చిలుకూరి తిరుమల గిరి, ఇనుముల స్వామి, పొల్సాని అనిల్ రావు, ఎనగందుల నారాయణ, రాపెల్లి రవీందర్, మండల నాయకులు కొండవేణి రమేష్, పుప్పాల పవన్, కాలేరి రాజేందర్, దన్పెల్లి సుధాకర్, కొండ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ హెల్పింగ్ సోసైటీ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** ప్రైవేట్ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయుల సేవలను గుర్తించి, వారిని ప్రోత్సహించాలనే లక్ష్యంతో నిర్మల్ జిల్లాలో 'ఫ్రెండ్స్ హెల్పింగ్ సొసైటీ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టింది. సొసైటీ ఆధ్వర్యంలో నిర్మల్ పట్టణంలోని పెన్షనర్ భవన్‌లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలల నుంచి ఎంపికైన 100మంది టీచర్లకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ షేక్ అన్సర్ పాషా మాట్లాడుతూ, ప్రభుత్వ ఉపాధ్యాయులతో పాటు ప్రైవేటు టీచర్ల కృషిని గుర్తించడం తమ ప్రధాన ఉద్దేశమని తెలిపారు.విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ప్రైవేటు ఉపాధ్యాయుల పాత్ర కూడా ఎంతో కీలకమని ఆయన అన్నారు. ఈ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో సీనియర్ రిటైర్డ్ ప్రిన్సిపల్ లింబాద్రి, టీఎన్‌జీవో ప్రెసిడెంట్ వేల్మల ప్రభాకర్, గౌరవ అధ్యక్షుడు డాక్టర్ కృష్ణంరాజు, గౌరవ సలహాదార్డు డాక్టర్ వేణుగోపాల్ కృష్ణ, ట్రస్మా అధ్యక్ష, కార్యదర్శులతో పాటు పలువురు ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రైవేట్ టీచర్లలో కొత్త ఉత్సాహాన్ని నింపిందని పలువురు అభిప్రాయపడ్డారు.

## ఉపాధి హామీ సామాజిక తనిఖీలు..



**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంలోని రాయపూర్ కాండ్లి గ్రామంలోని ఉపాధి హామీ తనిఖీలు ఎస్ఆర్పి మహేష్, డి.ఆర్.పి, ఎంపీడీవో సోలామాన్ రాజ్ నిర్వహించారు.ఈ సందర్భంగా డిఆర్పి మహేష్, అధికారులు మాట్లాడుతూ ఉపాధి హామీ పనుల్లో భాగంగా ఉపాధి కూలీల పేమెంట్లను పరిశీలించడం జరిగింది, బర్ల షెడ్లు గోర్ల షెడ్లు నూతనంగా నిర్మించుకున్న వారివి అధికారులు పరిశీలించారు.అలాగే ఉపాధి హామీ పథకంలో జరిగిన పనులను పరిశీలించి తనిఖీలు చేశారు.నూతనంగా బర్ల షెడ్లు, గొర్ల షెడ్లు నూతనంగా నిర్మించుకోవాలని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈసీ అనిల్, టి ఏలు మంజుల, హారిక ఫీల్డ్ అసిస్టెంట్ సాయన్న, సాయినాథ్ ఉమెన్ రైట్స్ అధ్యక్షుడు బాపూరావు పాల్గొన్నారు.

## నేడు దివ్యాంగ విద్యార్థులకు ఉపకారణాల నిర్ధారణ శిబిరం

**ప్రజాపక్షం/బైంసా :** బైంసాలోని భవిత విలీన విద్యావనరుల కేంద్రంలో బైంసా డివిజన్ పరిధిలోని బైంసా తానూర్, ముధోల్, బాసర్, కుబీర్, కుంటాల, లోకేశ్వరం మండలాలకు చెందిన 0 నుండి 18 సంవత్సరాల వయస్సు గల దివ్యాంగ విద్యార్థులకు అవసరమయ్యే ఉపకరణాల నిర్ధారణ శిబిరం సమగ్రశిక్ష, ఆలింకో వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి డి.భోజన్న ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన జిల్లాలోని బైంసా డివిజన్ పరిధిలో గల ఏడు మండలాలకు చెందిన దివ్యాంగ విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, ఇందుకు అవసరమయ్యే ఫోటో, సదరం సర్టిఫికెట్, ఆధార్‌కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రలను తీసుకెళ్లి, ఆయా మండలాల విలీన విద్య రిసోర్స్ ఉపాధ్యాయులను కలిసి, శిబిరానికి హాజరుకావాలని సూచించారు. అదేవిధంగా నిర్మల్ డివిజన్ లోని మండలాల వారికి ఏడవ తేదీన నిర్మల్ లోని టీఎన్జీవో భవన్లో ఉపకరణాల నిర్ధారణ శిబిరము నిర్వహించబడుతుందని ఆయన తెలిపారు.



## ముస్లింల అన్నదాన కార్యక్రమం..

**ప్రజాపక్షం/నేరడిగొండ :** నేరడిగొండ మండల కేంద్రంలోని భగత్ సింగ్ యూత్ గణేష్ మండలి వద్ద గ్రామంలోని ముస్లింలు మత సమరస్యాన్ని కాపాడడుతూ అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, హాజరై మాట్లాడుతూ మతాలకు అతీతంగా అందరం అన్నదమ్ములుగా మానవత్వానికి మారుపేరుగా మైనార్టీ సోదరులు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా ఆనందాన్నిచ్చిందని ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని చేయాలని అన్నారు.అనంతరం వారికి శాలువతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ మైనార్టీ పెద్దలు, మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, భగత్ సింగ్ యువజన సంఘం సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న బోనగిరి నరేందర్ రావు



**ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్ :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వర్తిస్తున్న బోనగిరి నరేందర్ రావు ఎస్జీటీ విభాగంలో రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డుకు ఎంపికయ్యారు.శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా హైదారాబాద్‌లో రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా చేతుల మీదుగా ప్రధానోపాధ్యాయులు నరేందర్ రావు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డును అందుకున్నారు.విద్యార్థుల నైపుణ్యాలను వెలికి తీయడం, సంఖ్య పెంపు, ఉత్తమ ఫలితాలు, తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించి సమస్యలు పరిష్కారానికి చొరవ చూపడంతో ఆయన ఈ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా ఆయనను పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

## 8న రాజ్ గోండ్ సేవా సమితి ఉమ్మడి జిల్లా స్థాయి సమావేశం




**ప్రజాపక్షం/ఖానాపూర్ :** ఖానాపూర్ నియోజకవర్గ కడెం మండలం నర్సాపూర్ గోండుగూడ గ్రామంలో నిర్మల్ జిల్లా రాజ్ గోండ్ సేవా సమితి ఆధ్వర్యంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థాయి సమావేవం ఈ నెల 8 సోమవారం నా ఏర్పాటు చేయడం జరుగుతుంది.అని రాజ్ గోడ్ సేవా సమితి నిర్మల్ జిల్లా అధ్యక్షుడు ఆత్రం భీమవరావ్ తెలిపారు.వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ప్రతి గ్రామం నుండి ఆదివాసీ పటేల్లు, దేవరిలు, ఉమ్మడి జిల్లా రాయి సెంటర్ మేడిలు ఆదివాసి 9 తెగల నాయకులు, మేధావులు, విద్యార్థులు, ఉద్యోగ సంఘాలు, ఉన్నతస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు ఎంపీలు, ఎమ్మెల్యేలు, తెలంగాణ స్టేట్ కార్పొరేషన్ చైర్మన్ లు మాజీ జడ్పీచైర్మన్‌లు, మాజీ గ్రంథాలయ చైర్మన్‌లు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు, మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు నాయకులు అందరు పాల్గొనాలని, విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కడెం మండలం అధ్యక్షుడు వెడ్మ పరుశురాం, ఉపాధ్యక్షుడు తుంరం తులసిరాం, ప్రధాన కార్యదర్శి మార్సుకోల భీంరావు, కార్యదర్శి నైతం జనార్ధన్, ప్రచార కార్యదర్శి ఆడ జంగు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల ఆధార్ కిట్లపై ప్రైవేట్ దందా

## విద్యార్థుల కోసం ఇచ్చిన కిట్లతో డబ్బులు వసూలు చేస్తున్న నిర్వాహకుడు

**ప్రజాపక్షం / చెన్నూరు :** విద్యార్థుల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆధార్ సెంటర్లలో అడ్డగోలుగా వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. సర్వశిక్షా అభియాన్ ద్వారా పాఠశాల విద్యార్థులకు ఉచితంగా ఆధార్ అప్‌డేట్ చేయడానికి ప్రభుత్వం కిట్లను అందజేసింది. అయితే, చెన్నూరులో ఈ కిట్లను దుర్వినియోగం చేస్తూ నిర్వాహకులు సొమ్ము చేసుకుంటున్నారని తెలుస్తోంది. నియమాల ప్రకారం 18 ఏళ్ల లోపు విద్యార్థుల ఆధార్ అప్‌డేట్ చేయడానికి మాత్రమే ఈ సెంటర్‌లను వాడాలి. ఒక్కో అప్‌డేట్‌కు రూ.50 నుంచి రూ.100 మాత్రమే తీసుకోవాలి. కానీ చెన్నూరులోని జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న సెంటర్ నిర్వాహకుడు చిన్నా పెద్దా తేడా లేకుండా ఒక్కో అప్‌డేట్‌కు రూ.150 నుంచి రూ.500 వరకు వసూలు చేస్తున్నాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీనికితోడు కళాశాల ప్రిన్సిపాల్ తన లైబ్రరీ గదిని నిర్వాహకుడికి కేటాయించి సహకరిస్తున్నారని, దీనికి ప్రతిఫలంగా వాటా తీసుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంపై పర్యవేక్షించాల్సిన అధికారులు మామూలుగా తీసుకుంటున్నారని, దాంతో విద్యార్థులు ఆధార్ అప్‌డేట్‌ల కోసం జిల్లా కేంద్రాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల విద్యార్థుల



కోసం ఏర్పాటు చేసిన ఈ కేంద్రాలు వారికి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న నిర్వాహకుడిపై చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.




# కొమురయ్య సేవలు చిరస్మరణీయం

**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** సింగరేణి కార్మికులకు పెన్షన్ సాధించి పెట్టిన మనుబోతుల కొమురయ్య సేవలు ఎప్పటికీ గుర్తుంచుకోవాలని ఎఐటియుసి నాయకులు అన్నారు. శుక్రవారం ఆయన 29వ వర్ధంతి సందర్భంగా శ్రీరాంపూర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో వర్ధంతి సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఉప ప్రధాన కార్యదర్శి కె. వీరభద్రయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కె. బాజీ సైదా మాట్లాడుతూ కొమురయ్య 1940లో ఉద్యోగంలో చేరి కార్మికుల శ్రమదోపిడీకి వ్యతిరేకంగా పోరాటం చేశారని గుర్తు చేశారు. 1942లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ స్థాపించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



**కాసిపేట :** సింగరేణి కార్మికులకు పెన్షన్ సాధించిపెట్టిన నాయకుడు మనుబోతుల కొమరయ్య 29వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం కాసిపేటలోని 2వ గని వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎఐటియుసి బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, వర్క్ ఇన్‌స్పెక్టర్ కృష్ణమాచారి, ఇతర నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దాగం మల్లేష్ మాట్లాడుతూ మనుబోతుల కొమరయ్య జీవితాంతం బొగ్గు గని కార్మికుల హక్కుల కోసం పోరాడారని అన్నారు. ఈ కార్యక్రమానికి కొండపెల్లి నరసయ్య అధ్యక్షత వహించగా, సాగర్, రత్నం, అంజత్ ఖాన్, నర్సిరెడ్డి, నవీన్, మీనుగు లక్ష్మీ నారాయణ, ఎస్. నాగేశ్వరరావు, వి.రాజేందర్, పార్వతి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# జిఎంకు ఘన స్వాగతం

**ప్రజాపక్షం/ కాసిపేట :** మందమర్రి ఏరియాకు కొత్తగా నియమితులైన జనరల్ మేనేజర్ (జిఎం) ఎన్. రాధాకృష్ణ శుక్రవారం కాసిపేటలోని ఫస్ట్ ఇంక్లైన్ గనిని మొదటిసారిగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన గనిలోని మైసమ్మ గణేష్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియాన్ (ఎఐటియూసి) ఆధ్వర్యంలో జీఎం రాధాకృష్ణకు ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసి బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, ఫిట్ కార్యదర్శి మీనుగు లక్ష్మి నారాయణ, వి. రాజేందర్, పార్వతి సురేష్, చౌడ లింగయ్య, కామెరా రాములు, అటికేటి సందీప్, జాడి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# దళితవాడలో సిసి రోడ్డు కోసం ఆవేదన



**ప్రజాపక్షం/ కాసిపేట :** మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలోని దేవాపూర్ గ్రామం 8వ దళితవాడలో పదేళ్లుగా రహదారి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలం వస్తే పరిస్థితి మరింత దారుణంగా మారి చిన్న పిల్లలతో పాటు పెద్దలు కూడా మోకాళ్ల వరకు బురదలో నడవాల్సి వస్తోందని చెప్పారు. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని దళితవాడలో తక్షణమే సీసీ రోడ్డు వేయాలని మాదిగ హక్కుల దండోరా సంఘం డిమాండ్ చేసింది. ప్రజల రక్షణ, భద్రత ప్రభుత్వ బాధ్యత, ప్రాథమిక సదుపాయాలు కల్పించడం పాలకుల మొదటి కర్తవ్యమని సంఘ నాయకులు స్పష్టం చేశారు. గ్రామ ప్రజలు పదేళ్లుగా సొంత ఊరిలోనే రహదారి సమస్యలతో నరకయాతన అనుభవిస్తున్నారని, ఇది దిళతవాడపై జరుగుతున్న అన్యాయమని మండిపడ్డారు. స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని సంఘం కోరింది. సమస్య పరిష్కారం కాని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.కార్యక్రమంలో తాండ్ర పెద్ద నరసయ్య కలువల మల్లేష్, రేణిగుంట మురళీ, చొప్పదండి వెంకటేష్, సాయి, వంశీ, సుదర్శన్, మహిళలు రాజేశ్వరి, నాగమ్మ, కనుక, భూలక్ష్మి లు పాల్గొన్నారు.

# సమాజంలో గురువుల పాత్ర ఉన్నతమైనది : ఎంఇఒ

**ప్రజాపక్షం / కాసిపేట :** సమాజంలో గురువుల పాత్ర ఎంతో ఉన్నతమైనదని కాసిపేట మండల విద్యాధికారి (ఎంఇఒ) వెంకటేశ్వర స్వామి అన్నారు. శుక్రవారం దేవాపూర్‌లోని ఓరియంట్ డిఎవి పాఠశాలలో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. తొలుత సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పిఎస్ టి ఫోరం చైర్‌పర్సన్ గొంది వెంకటరమణ, ఎంఇఒ వెంకటేశ్వరస్వామి మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరాలంటే గురువుల కృషి ఎంతో అవసరమని అన్నారు. ప్రతి ఏటా ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరిస్తున్న లైన్స్ క్లబ్ సేవలను వారు అభినందించారు.



ఈ కార్యక్రమంలో డిఎవి పాఠశాలలోని 15 మంది ఉత్తమ ఉపాధ్యాయులను శాలువా, మెమెంటోలతో సత్కరించారు. ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్, లైన్స్ క్లబ్ అధ్యక్షుడు మడవి వెంకటేష్, కార్యదర్శి ఊటూరి సాయికుమార్, కోశాధికారి నిఖిల్ రెడ్డి, మాజీ సర్పంచ్ మడావి విజయలక్ష్మి, కుష్బూ దేవి, సునీత దేవి, ఇతర ఉపాధ్యాయులు, లైన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# నిరాశ్రయురాలికి వెల్ఫేర్ సొసైటీ అండ



**ప్రజాపక్షం/ సిర్పూర్ (టి) :** తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఎవరూ లేని వృద్ధురాలికి సిర్పూర్ (టి) వెల్ఫేర్ సొసైటి అండగా నిలిచింది. మండల కేంద్రంలోని బెస్తవాడ కాలనీలో నివసిస్తున్న కేతమ్మ అనే నిస్సహాయురాలి పరిస్థితి గమనించిన సొసైటి సభ్యులు ముందుకు వచ్చారు. శుక్రవారం ఆమెకు అవసరమైన నిత్యావసర సరుకులు అందజేసి, భరోసా కల్పించారు. సమాజంలో బలహీన వర్గాల వారికి తోడ్పాటు అందించడమే తమ లక్ష్యమని సొసైటి సభ్యులు ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో రఫీక్, రిజ్వాన్ ఉల్లా ఖాన్, షాహీద్ ఆమేర్, వైజ్, కబీర్, ఇల్యాజ్ అహ్మద్, సిద్ధు, తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జన ప్రాంతంలో పకడ్బందీ ఏర్పాట్లు

## ఎంఎల్‌ఎ పాల్వాయి హరీష్‌బాబు

**ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ రూరల్ :** కాగజ్‌నగర్ మండలం పెద్దవాగు వద్ద శనివారం నిర్వహించే గణేష్ నిమజ్జనానికి ఎలాంటి ఆటంకాలు కల్గకుండా సంబంధిత అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సిర్పూర్ ఎంఎల్‌ఎ డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు సూచించారు. శుక్రవారం పెద్దవాగు వద్ద నిమజ్జన ప్రాంతంలో ఏర్పాట్లను ఆయన పర్యవేక్షించారు. నిమజ్జన స్థలం వద్ద ఎలాంటి ఆటంకాలు కల్గకుండా చూడాలన్నారు. మున్సిపల్, పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. గత సంవత్సరం జరిగిన తప్పిదాలను పునరావృతం కాకుండా చూడాలని, పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. విద్యుత్ సమస్య లేకుండా ఏర్పాట్లు విద్యుత్‌శాఖ ఎఇ రాథోడ్ శేషారావుకు సూచించారు. ఎంఎల్‌ఎ వెంట




అడిషనల్ ఎస్‌పి రామానుజం, సిఐలు ప్రేమ్‌కుమార్, కుమారస్వామి, ఎస్‌ఐ సందీప్, మున్సిపల్ కమీషనర్ రాజేందర్, డిఒ రమాదేవి, భాజపా జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం, పట్టణ అధ్యక్షులు ఆర్మీ శివ, అసెంబ్లీ కన్వీనర్ గొల్లపల్లి వీరభద్ర చారి, మాజీ కౌన్సిలర్లు సింధం శ్రీనివాస్, బాల్క శ్యామ్, అరుణ్ లోయ, సంతోష్ ఠాకూర్, పెద్ది హరీష్, సందానందం, మహేష్ ఠాకూర్, రెహన్, అనిల్, కిషోర్, తదితరులు ఉన్నారు.

# కొత్తగా ఎంపికైన విఆర్ఎలకు నియామక పత్రాలు

## మంచిర్యాల కలెక్టరేట్ నుంచి హైదరాబాద్‌కు విఆర్ఎల బృందం పయనం




**ప్రజాపక్షం / నస్పూర్ :** కొత్తగా ఎంపికైన గ్రామ పాలన అధికారులు (విఆర్‌ఎలు) నియామక పత్రాలు అందుకునేందుకు శుక్రవారం హైదరాబాద్‌కు బయల్దేరారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ.. హైదరాబాద్‌లోని హైటెక్ సిటీలో జరిగే కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా విఆర్‌ఎలకు నియామక పత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. నస్పూర్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవనం నుంచి మూడు ప్రత్యేక బస్సులను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, లక్షెట్టిపేట, హాజీపూర్ తహసీల్దార్లు దిలీప్‌కుమార్, శ్రీనివాసరావు దేశ్‌పాండే జెండా ఊపి ప్రారంభించారు. పోస్టింగ్‌ల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఉంటుందని కలెక్టర్ హామీ ఇచ్చారు. జిల్లా నుంచి మొత్తం 124 మంది వీఆర్‌ఏలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారని, ప్రయాణంలో వారికి భోజన సౌకర్యం కల్పించామని పేర్కొన్నారు. ప్రతి బస్సులో ఒక ఉప తహసీల్దార్, ఒక కానిస్టేబుల్ కూడా ఉంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు కూడా పాల్గొన్నారు.



# కాగజ్‌నగర్ డిఎస్‌పిగా వహిదుద్దీన్ బాధ్యతల స్వీకరణ

**ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ రూరల్ :** కాగజ్‌నగర్ సబ్ డివిజనల్ పోలీసు అధికారి (డిఎస్‌పి)గా వహిదుద్దీన్ శుక్రవారం నూతన బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు ఇక్కడ డిఎస్పిగా విధులు నిర్వహించిన రామానుజంకు అడిషనల్ ఎస్‌పిగా పదోన్నతి పొందారు. ఆయన స్థానంలో హైదరాబాద్‌లో రైల్వే అండ్ రోడ్ సేఫ్టీ విభాగంలో డిఎస్‌పిగా విధులు నిర్వహిస్తున్న వహిదుద్దీన్ కాగజ్‌నగర్‌కు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా డిఎస్‌పి వహిదుద్దీన్ మాట్లాడుతూ అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు పటిష్ఠ చర్యలు తీసుకుంటామని తెలిపారు. శాంతి భద్రతలకు అందరూ సహకరించాలని కోరారు.

## ప్రధాని మోదీకి పాలాభిషేకం

ప్రజాపక్షం/తరిగొప్పుల:బిజెపి పార్టీ తరిగొప్పుల మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీకి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీఎం మోదీ నేతృత్వంలో బిజెపిప్రభుత్వం తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణల వలనల ప్రతిరోజు ఉపయోగించే నిత్యావసరాలపై భారీగా జీఎస్టీ తగ్గింపు వలన పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు రాం నర్సింహారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు రాంబ్రహ్మాచారి, రాజు, నాయకులు వెంకటేష్‌గౌడ్, జు, రాజేందర్, రవి నాయక్, సాంబరాజు, నాగభూషణం, అనిల్,పాల్గొన్నారు.

## శ్రీగట్టుమల్లికార్జున స్వామి దేవాలయం మూసివేత

ప్రజాపక్షం / వేలేరు : వేలేరు మండలం లోని మల్లికుదుర్ల గ్రామశివారులోని శ్రీగట్టుమల్లికార్జునస్వామి దేవస్థానం తేది 07,09,2025 ఆదివారం రోజున చంద్రగ్రహణం సంభవిస్తున్న సంధర్భంగా మహానివేదన అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు శ్రీగట్టుమల్లికార్జునస్వామి దేవాలయమును మూసివేయబడును తిరిగి 08,09,2025 సోమవారం రోజున సంప్రోక్షణ తదుపరి ప్రాతఃక్కాల పూజల అనంతరం భక్తులకు దైవదర్శనం ఆర్జిత సేవలు యధావిధిగా కొనసాగించబడును అని ఆలయదర్శనానికి వచ్చేభక్తులు ఇదిగమనించగలరని ఆలయ కార్యనిర్వాహకులు అద్దంకి నాగేశ్వర్‌రావు,శుక్రవారం ఒకప్రకటనలో తెలిపారు,ఈకార్యక్రమం లో ఆలయఅర్చకులు మహేశ్‌శర్మ, సిబ్బంది రాజు,ఒగ్గుపూజారులు తెలిపారు.

## ప్రజాభిప్రాయ సేకరణ

ప్రజాపక్షం / వేలేరు : వేలేరు మండలం లోని విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ వినియోగంపై మండలకేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ప్రజాభిప్రాయ సేకరణ ఉంటుంది కనుక విద్యుత్ వినియోగదారులు తమఅభిప్రాయాలను ప్రజాభిప్రాయ కార్యక్రమంలో పాల్గొని తమఅభిప్రాయాలు తెలుపగలరని వేలేరు మండల విద్యుత్‌శాఖ ఎఇ కుమారస్వామి గురువారం ఒకప్రకటనలో కోరారు.

## మహేంద్ర విఘ్నేశ్వర వినాయకుడి నిమజ్జనం

ప్రజాపక్షం/ఖిలావరంగల్ :వరంగల్ నగరంలోని 33వ డివిజన్ చిన్నబ్రిడ్జి రోడ్ మేదరివాడ మహేంద్ర విగ్నేశ్వర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నాయకుడి నిమజ్జనం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా తొమ్మిది రోజులపాటు మహేంద్ర విగ్నేశ్వర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పూజలు, ఉత్సవాలు, మహా అన్నదానం కార్యక్రమాలు నిర్వహించి చివరిరోజున లడ్డు వేలం పాట నిర్వహించి నిమజ్జనం చేశారు.అధ్యక్షుడు , ప్రధాన కార్యదర్శి , కోశాధికారి శేర్ల , ప్రచార కార్యదర్శి, ఖిలా వరంగల్ మండల అధ్యక్షుడు అనుమనగండ్ల రాజశేఖర్ ముఖ్య సలహాదారుగౌడ్‌భ క్తులుతదితరులుఊరేగింపులోపాల్గొన్నా రు.

# గణపతి నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన ఎస్‌పి



ప్రజాపక్షం/తొర్రూరు : డివిజన్ కేంద్రంలో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా తొమ్మిది రోజుల పాటు భక్తుల పూజలందుకున్న విఘ్నేశ్వరుడు శుక్రవారం నిమజ్జనం అవతున్న సందర్భంగా తొర్రూరు చెరువు వద్ద చేపట్టిన నిమజ్జన ఏర్పాట్లను మహబూబాబాద్ జిల్లా ఎస్పీ రామ్‌నాథ్‌కేకన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తొర్రూరు పట్టణ కేంద్రంతో పాటు గ్రామాల నుండి గణపతి విగ్రహాలను పెద్ద చెరువులో నిమజ్జనం చేసేందుకు భక్తులు వస్తున్నందున ఏర్పాట్లను పటిష్టంగా ఉండాలని అధికారులకు సూచించారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసుల కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. భక్తులు భక్తి శ్రద్ధలతో నిమజ్జనం చేయాలని, ఎట్టి పరిస్థితుల్లో నిబంధనలు ఉల్లంఘించరాదని అన్నారు. నిమజ్జన సమయంలో భక్తులు తగిన జాగ్రత్తలు పాటించి ప్రశాంతంగా కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు డీఎస్పీ క్రిష్ణకిశోర్, సీఐ గణేశ్, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తి సమాజంలోఅత్యంత గౌరవనీయమైనది

హసన్ పర్తి ఎంపిడిఒ రవి



ప్రజాపక్షం/హసన్ పర్తి : ఉపాధ్యాయ వృత్తి సమాజంలో అత్యంత గౌరవనీయమైనది అని హసన్ పర్తి ఎంపీడీవో రవి అన్నారు. హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం సమావేశపు హాలులో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి ఎ.శ్రీనివాస్ రెడ్డి మండలంలోని వివిధపాఠశాలల్లో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో రవి ముఖ్య అతిథిగా హాజరై మండలంలోని 20 మంది ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులను సన్మానించారు.ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి సమాజంలో అత్యంత గౌరవనీయమైనదని ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సేవ చేయడం ఒక అదృష్టమని, మీరు ఈ వృత్తిలోఅంకితభావంతో మరింత కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ మాట్లాడుతూ, ఉపాధ్యాయులు జాతి నిర్మాణంలో పునరంకితమవ్వాలని,ఉత్తమ పౌరులు తరగతి గదుల నుంచే తయారవుతారని, తరగతి గదుల్లో తయారైన నాయకులే దేశ పార్లమెంటులో కూర్చుంటారని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, సిఆర్పీలు, ఎంఐఎస్ కోఆర్డినేటర్, కంప్యూటర్ ఆపరేటర్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోవిద్యార్థినులు ఆలపించిన ప్రార్థనా గీతం, ఉపాధ్యాయులపై ప్రదర్శించిన నృత్యం ఆహుతులను ఆకట్టుకుంది.

## చర్చనీయాంశంగా మారిన లడ్డూ వేలం

ప్రజాపక్షం /వేలేరు : వినాయకుని నవరాత్రి వేడుకల సంధర్భంగా వేలేరు మండలంలో ఏనాడుకనీవినీ ఎరుగని రీతిలో గణపతి నవరాత్రి లడ్డూల వేలం చర్చనీయాశంగా మారింది. గురువారం వేలేరు మండలకేంద్రంలోని మైత్రీ గణేష్ ఉత్సవకమిటీ ఆధ్వర్యంలో గణేశ్ నిమజ్జనం సంధర్భంగా వినాయకుని వద్ద ఉంబడిన లడ్డూను వేలం వేయగా తీవ్రమైన పోటీలో వేలేరు గ్రామంలోని ఎస్‌సీ కాలనీకి చెందిన మైత్రి గణేష్ ఉత్సవకమిటీ అధ్యక్షుడు అక్కల స్వరూపఅశోక్ దంపతులు రూ,49,500(నలుభై తొమ్మిది వేల ఐదు వందల) లడ్డూను గెలుచుకోవడం ఇది వేలేరు మండలంలోని సోషల్ మీడియా లో వైరల్ కావడం చర్చనీయాశంగా మారినందుకు మైత్రి గణేష్ ఉ త్సవకమిటీ సభ్యులు గణనాధునికృప మాపైఉందని ఆనందోత్సవా లు జరుపుకున్నారు,ఇలారాబోయే రోజులలో కూడా గ్రామీణ ప్రా ంతాలలో లడ్డూల వేలంకు పోటీతత్వం ఉంటుందేమనని భక్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.అక్కల అశోక్,జోగు మురళి,మోతె రవిందర్,తదితరులు పాల్గొన్నారు.

## వేలంపాటలో లడ్డు గెలుచుకున్న యాకయ్య

ప్రజాపక్షం/పాలకుర్తి: మండల కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయంలోని గణనాథుని వద్ద లడ్డు వేలం పాట నిర్వహించగా రూ.25వేల రూపాయలకు మొలుగూరి యాకయ్య దక్కించుకున్నారు. లడ్డూను ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సిరెడ్డి చేతుల మీదుగా యాకయ్య అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ బిసి సెల్ మండల కన్వీనర్‌గా బండ చంద్రమౌళి

ప్రజాపక్షం/లింగాలఘణపురం:మండలం లోని కళ్లెం గ్రామానికి చెందిన బండ చంద్రమౌళి, బీ ఆర్ఎస్ పార్టీ, బీసీ సెల్, మండల కన్వీనర్ గా, బీఆర్ఎస్ పార్టీ మండల జనరల్ సెక్రెటరీగా కామెడీ వెంకటేష్ లను స్టేషన్ఘన్పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య నియమించారు. అనంతరం బండ చంద్రమౌళి మాట్లాడుతూ, బీసి సెల్ మండల కన్వీనర్ గా నియమించినందుకు, రాజయ్యకు,బిఆర్ఎస్ పార్టీ నాయకులకు, కృతజ్ఞతలు కృతజ్ఞతలు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ, రాష్ట్ర నాయకులు, మాజీ వైస్ ఎంపిపి, మాజీ మండల అధ్యక్షులు, లింగాల ఘణపు ర ం గ్రామ శాఖఅధ్యక్షులు,పార్టీనాయకులుతదితరులుపాల్గొన్నారు.

# రైతులకు సకాలంలో యూరియా అందించాలి

మాజీ ఎమ్మెల్యే గండ్ర నిరసన

ప్రజాపక్షం/భూపాలపల్లి :కెసిఆర్ పై పెట్టిన సిబిఐ విచారణ ఎత్తివేయాలని, రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి రైతులకు యూరియా కొరత లేకుండా అందించాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి డిమాండ్ చేశారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో మండల పార్టీ ప్రెసిడెంట్ బల్గూరి తిరుపతి రావు ఆధ్వర్యంలో మొగుళ్ళపల్లి పిఎసిఎస్ సొసైటీ నుండి చౌరస్తా వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో రైతులకు ఇబ్బంది కలగకుండా యూరియా సరఫరా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మొగుళ్ళపల్లి మండల బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



## మోదీ చిత్రపటానికి పాలాభిషేకం





ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :దేశ ప్రజలకు నిత్యవసర సరుకులు తక్కువ ధరకు అందించాలని ఉద్దేశంతో (జిఎస్‌టి) నీ తగ్గించినందుకు బిజెపి జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు మార్టిన్ లూథర్ ఆధ్వర్యంలో వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని కాశిబుగ్గ జంక్షన్ లో ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు జీవిత ఆరోగ్య బీమా ప్రీమియం పై జిఎస్‌టి రద్దు చేస్తూ ప్రతి ఒక్కరికీ ఆరోగ్య, ఆర్థిక భద్రత అందుబాటులోకి తీసుకొచ్చింది. పాలు, పనీర్, మందులు, పాఠశాల సామగ్రి, వ్యవసాయ పరికరాలు ఎరువులు వంటి అవసరమైన వస్తువులపై 0 లేదా 5 జిఎస్‌టి ఇది విద్యార్థులకు, రైతులకు భారీ ఉపశమనాన్ని కలిగిస్తుంది. టీవీలు, ఫ్రిజ్లు ఏసీలపై జిఎస్‌టి ఇకపై కేవలం 18 మాత్రమే హోటల్ సినిమా టికెట్లు కేవలం 5 మాత్రమే ఈ నిర్ణయం పండుగ వేడుకలను మరింత ఆనందంగా మార్చింది. సిమెంట్ పై 28 ఉన్న జిఎస్‌టి ఇకపై 18 మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కలకు ఇది శుభవార్త, ఈ నూతన సంస్కరణలు సాధారణ మరియు మధ్యతరగతి ప్రజల జీవితాన్ని బలపరచడమే కాకుండా రైతులను శక్తివంతం చేస్తూ, ఎమ్ఎస్ఎమ్ఇఎస్‌కి మద్దతు అందిస్తూ, దేశాన్ని వికసిత భారత్ 2047 వైపు వేగంగా నడిపిస్తుంది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్, జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వన్నాల వెంకటరమణ, కుసుమ సతీష్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాబేటి వెంకట్ గౌడ్, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్ మరియు జిల్లా ఉపాధ్యక్షులు, మండల అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**తొర్రూరు :** నిరుపేదలు, రైతులకు మేలు చేకూర్చే విధంగా జీఎస్టీ స్లాబ్‌లు తగ్గించి ఊరట కలిగించిన ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి బీజేపీ తొర్రూరు రూరల్ మండల అధ్యక్షుడు గట్టు రాంబాబు ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. శుక్రవారం మండలంలోని అమ్మాపురం గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రజలు వినియోగించే వస్తువులపై, నిత్యావసరాలపై పన్నులు తగ్గించడం ఇదే తొలిసారి అని, ఈ ఘనత ప్రధాని నరేంద్రమోడీకే దక్కుతుందన్నారు. జీఎస్టీ స్లాబులను రద్దు చేసి వాటి స్థానంలో రెండు స్లాబులను ప్రవేశపెట్టి సామాన్య ప్రజలకు ఊరట కలిగించే విధంగా సంస్కరణలు అమలు చేయడం జరిగిందన్నారు. ప్రధాని మోడీ తీసుకువచ్చిన ఈ సంస్కరణలతో విద్యార్థులు, రైతులు, అన్ని వర్గాలకు మేలు చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు గుండా సురేష్, బూత్ కమిటీ అధ్యక్షులు సిరిపాటి విశాల్, కిన్నెర రాజ్‌కుమార్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

**పాలకుర్తి:** పేద మధ్యతరగతి ప్రజలు వాడే వస్తువులపై జిఎస్‌టి భారాన్ని తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్న మోదీ చిత్రపటానికి బిజెపి మండల అధ్యక్షుడు మారం రవికుమార్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకుడు దొంగరి మహేందర్ హాజరై మాట్లాడుతూ పేద ప్రజలు వాడే నిత్యావసరాలపై జిఎస్‌టి తగ్గిస్తూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌లో ప్రవేశపెట్టడంతో ఆమెకు, మోదీకి ప్రజలు రుణపడి ఉంటారన్నారు.నిరంజన్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి దేవరాజు, పట్టణ అధ్యక్షుడు సంతోష్, యాకన్న, పాల్గొన్నారు.